ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
శనివారం 25-07-2026 పేజీలు : 16



## చౌటకూర్‌కు రూ.35.50 కోట్ల ట్రైబల్ లా కాలేజీ మంజూరు..
### మంత్రి దామోదర రాజనర్సింహకు గిరిజన నాయకుల కృతజ్ఞతలు

చౌటకూర్, జూలై 24 (విజన్ ఆంధ్ర) : కేంద్రంలో రూ.35.50 కోట్ల వ్యయంతో ట్రైబల్ లా కాలేజీని మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహకు బొమ్మరెడ్డిగూడెం తాండ గిరిజన నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన నాయకుడు ఆర్. గోపాల్ మాట్లాడుతూ, గిరిజన యువత న్యాయ విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదగాలనే లక్ష్యంతో ట్రైబల్ లా కాలేజీని మంజూరు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన మంత్రి దామోదర రాజనర్సింహకు గిరిజన సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. 15 పేజీలో...

### తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి
## తొలి ఏకాదశి శుభాకాంక్షలు



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తొలి ఏకాదశి (జూలై 25) పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆషాఢంలో వచ్చే ఏకాదశిని అందరూ ఏడాదిలో వచ్చే పండుగలకు ఇదే మొదటి పండుగగా జరుపుకుంటారని ముఖ్యమంత్రి అన్నారు. తొలి ఏకాదశి రాష్ట్ర ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు, సకల శుభాలు కలిగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రార్థించారు. ఇది రైతుల పండుగ అని అభివర్ణిస్తూ... ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసాతో రైతు కుటుంబాలన్నీ ఏకాదశి పండుగను ప్రతి ఇంటా ఆనందంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## పుర పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

మందమర్రి, జూలై 24 (విజన్ ఆంధ్ర) : క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో వర్షాకాలన్నీ దృష్టిలో పెట్టుకొని పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణ తెలిపారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ముందస్తు సహాయక చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్ పర్సన్ గోడిసెల సంధ్యా రాణి అన్నారు. శుక్రవారం స్థానిక 17,18 వార్డుల్లో ప్రధాన కాలువలను పరిశీలించారు. సమస్యాత్మక ప్రాంతాలలో తక్షణమే చర్యలు తీసుకోవాలని చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి ఆదేశించారు. చైర్ పర్సన్ వెంట 18 వార్డు కౌన్సిలర్ పల్లె శ్రీదేవి,ఏఈ ఆశ్రిత్,సిబ్బంది ఉన్నారు.

## సర్ ప్రక్రియను జాగ్రత్తగా అమలు చేయాలి
### – ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

తెలకపల్లి, జూలై 24 (విజన్ ఆంధ్ర) సర్ ప్రక్రియను జాగ్రత్తగా అమలు చేయాలని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో అన్ని గ్రామాల బిఎల్ఓ,బిఎల్ఏ లతో సర్ ప్రక్రియ పై సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఓటు మిస్ కాకుండా చూసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు, కార్యక్రమంలో తాసిల్దార్ విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బండ పర్వతాలు, సర్పంచ్ శేఖర్, ఉప సర్పంచి వారణాసి శ్రీను, సింగిల్ విండో వైస్ చైర్మన్ యాదయ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# జహీరాబాద్ అభివృద్ధికి
## కీలక రహదారి ప్రాజెక్టులు కోరుతూ
### - కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి బీఆర్ఎస్ నేతల వినతి



జహీరాబాద్ జూలై 24 (విజన్ ఆంధ్ర) : జహీరాబాద్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కీలకమైన రహదారి ప్రాజెక్టులకు ఆమోదం తెలపాలని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని బీఆర్ఎస్ నాయకులు కోరారు. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ప్రధానంగా జహీరాబాద్--బీదర్ రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించి నాలుగు లేన్లుగా విస్తరించాలని, అలాగే జహీరాబాద్--సంగారెడ్డి (ఎన్‌హెచ్-65) రహదారిని నాలుగు లేన్ల నుంచి ఆరు లేన్లుగా అభివృద్ధి చేయాలని కోరారు. జహీరాబాద్--బీదర్ మార్గం తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలను అనుసంధానించే కీలక రహదారి అని, న్యాల్కల్ మండలంలోని నిమ్జ్, ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీతో పాటు ఇతర పారిశ్రామిక అభివృద్ధి కారణంగా ఈ మార్గంలో భారీగా వాహనాల రాకపోకలు పెరిగాయని వివరించారు. ఈ రహదారిని నాలుగు లేన్లుగా విస్తరిస్తే రెండు రాష్ట్రాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడటంతో పాటు అత్యవసర వైద్య సేవలు వేగవంతమవుతాయని తెలిపారు. అలాగే హైదరాబాద్‌కు 5 పేజీలో...

# లక్షలాది మందిలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపిన మహనీయులు చాగంటి

→ గోమాత వైభవం ప్రవచనం అద్భుతం

→ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్....



: లక్షలాది మంది లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపిన మహనీయులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ అన్నారు. ఇందూరు గోసేవ సమితి, సూరన్న అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నగర శివారు లోని భూమారెడ్డి ఫంక్షన్ హాల్ లో "గోమాత వైభవం" పై ప్రవచనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ గారు చాగంటి గారికి ఘనస్వాగతం పలికి సన్మానించి మాట్లాడారు. తన అద్భుతమైన ప్రవచనాలతో రామాయణం, భారతం, భాగవతం వంటి మహా గ్రంథాల్లోని విలువలను సామాన్యులకు సులభంగా అర్థమయ్యేలా వివరించడం జరుగుతుందన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను కుటుంబ విలువలు, ధర్మం యొక్క గొప్పతనాన్ని నేటి తరానికి చేరవేయడంలో ఆయన చేస్తున్న సేవ అమూల్యమైందన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు చాగంటి గారు చేస్తున్న యజ్ఞం ఎంతో గొప్పదన్నారు. అలాగే ఇందూరులో గోమాత వైభవం పై ప్రవచనం చెప్పడానికి రావడం ఇక్కడి భక్తుల పూర్వ జన్మ సుకృతం అన్నారు. సనాతన ధర్మంలో గోవు కు ప్రత్యేక స్థానం ??ఉందని, ముక్కోటి దేవతలను గోవులో చూస్తామన్నారు. శుభాకార్యాల్లోనూ గోదానం చేయడం, గోవు పాలు, గోమూత్రంకు కూడా ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ప్రధానంగా గోమాత గురించి తెలియని విషయాలు ఎన్నో తెలియజేశారన్నారు. కార్యక్రమంలో ఇందూరు గోసేవ సమితి, సూరన్న అయ్యప్ప సేవా బృందం ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాచుపల్లిలో అభివృద్ధికి మరో అడుగు.. డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**-273వ డివిజన్‌లో నూతన డ్రైనేజీ లైన్ నిర్మాణానికి ప్రారంభం**
**-ఇంద్రానగర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి**
**-మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యమని వెల్లడి**
**-ప్రతి కాలనీకి మెరుగైన మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబాటు**
**-ప్రజా సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ**
**-కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు**

బాచుపల్లి, జూలై 24 (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని 273వ డివిజన్ బాచుపల్లి పరిధిలో అభివృద్ధి పనులకు మరో ముందడుగు పడింది. బాచుపల్లిలో నూతన డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులతో పాటు ఇంద్రానగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,



బాచుపల్లి ప్రాంతంలో కాలనీవాసులు చాలా కాలంగా ఎదుర్కొంటున్న మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం అందించాలనే ఉద్దేశంతో ఆధునిక డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయిన అనంతరం పారిశుధ్య పరిస్థితులు మెరుగుపడి ప్రజలు ఇబ్బందుల నుంచి విముక్తి పొందుతారని చెప్పారు. అలాగే ఇంద్రానగర్‌లో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణంతో స్థానికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, వర్షాకాలంలో బురద, గుంతల సమస్యలకు చెక్ పడుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, నియోజకవర్గంలోని ప్రతి కాలనీ అభివృద్ధే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తామని, ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని హన్మంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప ఎంపీపీ కొలన్ కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి, బాచుపల్లి అధ్యక్షుడు కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ సీతారాం రెడ్డి, శంకర్, జీతయ్య, కొలన్ జనార్ధన్ రెడ్డి, బాల్ రెడ్డి, జిత్తు, రాజేందర్, లచ్చి రెడ్డి, శంకర్ రెడ్డి, ఎల్లం భాయ్ సతిరెడ్డి, పరమేష్ నాయక్, జి. శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులపై లాఠీచార్జ్..

- రాహుల్, ప్రియాంక అరెస్టులకు నిరసనగా మర్పల్లిలో కాంగ్రెస్ భారీ ఆందోళన
- కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు.. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్
- అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా.. నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీ

మర్పల్లి, జూలై 24 (విజన్ ఆంధ్ర): ఢిల్లీలో నీట్ వ్యవహారంపై న్యాయం కోరుతూ ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, గ్రామ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో మర్పల్లి మండల కేంద్రాన్ని హోరెత్తించారు. మర్పల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకుని అక్కడి నుంచి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. చేతుల్లో కాంగ్రెస్ పార్టీ జెండాలు, ప్లకార్డులు పట్టుకుని కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఖండిస్తూ నినాదాలు చేశారు. ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగడంతో స్థానికులు ఆసక్తిగా వీక్షించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించి కేంద్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా



కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్య విలువలు ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం వారిపై బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడకుండా వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పార్లమెంట్ నుంచి ప్రజల మధ్య వరకు నిరంతరం ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అరెస్టు చేయడం రాజకీయ కక్షసాధింపుకు నిదర్శనమని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నాలు చేస్తోందని, ప్రజాస్వామ్యంలో విభిన్న అభిప్రాయాలను అణచివేయడం తగదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో నిరుద్యోగం, ధరల పెరుగుదల, విద్యార్థుల సమస్యలు, రైతుల ఇబ్బందులు వంటి ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకే కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాలపై కక్షసాధింపు చర్యలకు దిగుతోందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. విద్యార్థులపై కేసులు నమోదు చేయడం, నిరసనలను అణచివేయడం, ప్రతిపక్ష నేతలను అరెస్టు చేయడం వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతాలని పేర్కొన్నారు. ధర్నా అనంతరం కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను కొనసాగించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని, విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, లాఠీచార్జ్‌కు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై రాజకీయ వేధింపులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, మండల నాయకులు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఖండించారు. కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.

# ఎన్‌టీఏను వెంటనే రద్దు చేసి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలి

## – టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్

భూపాలపల్లి జిల్లా జులై 24 ( విజన్ ఆంధ్ర)తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో జిల్లా నాయకులతో కలిసి ఈరోజు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలల బంద్ విజయవంతంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా బంద్‌కు సంపూర్ణ సహకారం అందించిన పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలకు రవి పటేల్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భూపాలపల్లి అంబేద్కర్ కూడలిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రవి పటేల్ మాట్లాడుతూ, గత 23 రోజులుగా నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై దేశవ్యాప్తంగా విద్యార్థులు నిరసనలు, ధర్నాలు నిర్వహిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకుండా విద్యార్థులపై అణచివేతకు పాల్పడటం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని



కోల్పోతుందని అన్నారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ పార్టీ నిర్వహిస్తున్న ఎన్‌టీఏ వ్యతిరేక ఉద్యమానికి సంఘీభావంగా టీఆర్పీ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లాలో విద్యాసంస్థల బంద్ నిర్వహించి తమ మద్దతును ప్రకటించామని తెలిపారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ ఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ ఎన్‌టీఏను వెంటనే రద్దు చేయాలని, అలాగే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణమే పదవి నుంచి తొలగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని రవి పటేల్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్పీ ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ గట్ల రాజన్న, జిల్లా మహిళా అధ్యక్షురాలు సామల శ్రీలత, వ్యవసాయ శాఖ జిల్లా అధ్యక్షుడు పింగిడి శంకరయ్య, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు రామ్ చరణ్, గునికంటి విష్ణు, ప్రణీత్, శ్రీకాంత్, రాజేష్, రోడ్డ శ్రీనివాస్, నరేష్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.



## సుల్తాన్పూర్‌లో ఇంటింటికీ పండ్ల, పూల మొక్కల,వేప చెట్లు మరియు పంపిణీ..

**- పచ్చదనం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి: ఎంపీడీవో శంకర్**

చౌటకూర్, జూలై 24 (విజన్ ఆంధ్ర) : చౌటకూర్ మండలం సుల్తాన్పూర్ గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం ఇంటింటికీ పండ్ల చెట్లు, పూల మొక్కలను మహిళలకు పంపిణీ చేశారు. గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో కే. శంకర్ మాట్లాడుతూ, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడం వల్ల పర్యావరణ సమతుల్యత కాపాడబడటంతో పాటు, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని అన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి పండ్ల, పూల మొక్కలను వేప చెట్లు మరియు అన్ని రకాల చెట్ల ముక్కలను పంపిణీ చేశారు . అందించడం ద్వారా పచ్చదనాన్ని మరింత విస్తరించే లక్ష్యంతో .ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గీతా రమేష్, ఏపీ రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శి పావని, ఫీల్డ్ అసిస్టెంట్ కిషన్, ఉపసర్పంచ్ మహేష్, శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.

## దామారకుంట లో కనువిప్పు కార్యక్రమం

**- మర్కుక్ మండల ఎస్సై యూనస్ అహ్మద్ అలీ**



సిద్దిపేట జిల్లా మర్కుక్ జూలై 24,(విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ రష్మీ పేరు మాల్ ఆదేశాల మేరకు మర్కుక్ మండల పరిధిలోని దామరకుంట గ్రామంలో పోలీసు కళాబృందం వారిచే కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలు,వాహనాల చట్టాలు,మాధక ద్రావ్యలు, మూఢనమ్మకాలు పలు అంశాల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల ఎస్ఐ యూనస్ అహ్మద్ అలీ,పోలీసు సిబ్బంది,కళాబృందం సభ్యులు, దామరకుంట గ్రామ సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## 27న ఉచిత కంటి వైద్య శిబిరం

హుస్నాబాద్, జూలై 24 : హుస్నాబాద్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సంఘ భవనంలో మెడివిజన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో జూలై 27 (సోమవారం) ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సంఘ అధ్యక్షుడు గోపాల్‌రావు తెలిపారు.

ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే ఈ శిబిరంలో కంటి సంబంధిత పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందజేయనున్నట్లు చెప్పారు. హుస్నాబాద్ ఎస్‌టీఓ పరిధిలోని సభ్యులతో పాటు ఇతర మండలాలకు చెందిన రిటైర్డ్ ఉద్యోగులు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ మండల శాఖ తరఫున విజ్ఞప్తి చేశారు.

# పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించిన సదాశివపేట ఉపాధ్యాయులు

**- ప్లాస్టిక్ ప్లేట్ల స్థానంలో స్టీల్ ప్లేట్ల లో భోజనం**



సదాశివపేట : విజన్ ఆంధ్ర : పర్యావరణ పరిరక్షణలో భాగంగా సదాశివపేట మండల విద్యాధికారి ఎస్. శంకర్ పిలుపు మేరకు ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలిచారు. సదాశివపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొంటున్న ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన సమయంలో ప్లాస్టిక్ పేపర్ ప్లేట్లకు బదులుగా స్టీల్ ప్లేట్లలో భోజనం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఎస్. శంకర్ మాట్లాడుతూ,ప్లాస్టిక్ పర్యావరణానికి పెనుముప్పుగా తయారవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

ఉపాధ్యాయులు తమ పాఠశాలల్లో విద్యార్థులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, ప్రత్యామ్నాయ మార్గాలపై అవగాహన కల్పించాలని కోరారు. చిన్న చిన్న మార్పులతోనే పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని, ఉపాధ్యాయులే సమాజానికి మార్గదర్శకులు కావాలని పిలుపునిచ్చారు. మన మండలానికి చెందిన నిజాంపూర్ కాలనీ పాఠశాలకు 2025 సంవత్సరం లో రాష్ట్ర స్థాయి పురస్కారం లభించిందని ఈ సందర్భంగా తెలియ జేశారు. ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా స్టీల్ ప్లేట్లు వాడడం పట్ల మండల విద్యాధికారి శంకర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులతో పాటు సమాజంలో కూడా ప్లాస్టిక్ నిషేధంపై చైతన్యం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో నిజాంపూర్ కాలనీ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ,సి.ఆర్.పి లు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

# కేటీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌కు ఊతం

- శంభీపూర్ కార్యాలయంలో మొక్కలు నాటిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు
- గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా పర్యావరణ పరిరక్షణకు పిలుపు
- కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు
- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచన
- పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించిన కార్యక్రమం
- పచ్చదన పరిరక్షణే భావితరాలకు గొప్ప కానుక అని వ్యాఖ్య
- కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు



దుండిగల్, జూలై 24 (విజన్ ఆంధ్ర): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు శంభీపూర్‌లోని పార్టీ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతూ, కేటీఆర్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని పెంపొందించడంలో విశేష ఫలితాలను సాధించిందన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవలో ఆయన మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొని మొక్కలు నాటడంతో పాటు కేటీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమం సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేశారు.

# గాడి తప్పుతున్న వైద్య ఆరోగ్యశాఖ

**ఏళ్ల తరబడి రిజిస్ట్రేషన్ లేని క్లినిక్ పై చర్యలు శూన్యం**

**క్లినిక్‌ను సీజ్ చేయకపోవడంపై అనుమానాలు**

నిజామాబాద్ జూలై 24 : ( విజన్ ఆంధ్ర ) నలుగురు నవ్విపోతురు గాక నాకేంటి అన్న చిన్నంగా తయారయింది జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పనితీరు. జిల్లా కేంద్రంలోని ఓ క్లినిక్ ఏళ్ల తరబడి రిజిస్ట్రేషన్ లేకున్నా అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సదరు క్లినిక్ పై విజన్ ఆంధ్రాలో వచ్చిన కథనాలకు స్పందించి తాళం వేసి చేతులు దులుపుకున్నారు. అక్రమ ప్రేమికులపై చర్యలు చేపడుతున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ భారత్ క్లినిక్ పై సానుభూతిగా వ్యవహరించడం విమర్శలకు బలాన్ని చేకూరుస్తున్నాయి. జిల్లా కేంద్రంలోని పెద్ద బజారు ప్రాంతంలో గల ఏళ్ల తరబడి కొనసాగుతున్న భారత్ క్లినిక్ ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేసుకోకపోవడం ప్రభుత్వ ఆదాయానికి గండి పడింది. ఇది కేవలం వైద్యారోగ్య శాఖ నిర్లక్ష్యం పల్లె అ క్లినిక్ తో ఇష్ట రాజ్యాంగ కొనసాగించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైద్యారోగ్య శాఖలోని కొందరికి భారీగా ముడుపులు ముట్టడం వల్లే సీజ్ చేయాల్సిన క్లినిక్ ను తాళం వేసి సరిపెట్టారు. దానిని ప్రతి సంవత్సరం రిజిస్ట్రేషన్ చేసుకొని ఉంటే ప్రభుత్వానికి ఆదాయం చేకూరేదని తెలుస్తుంది. భారత్ క్లినిక్ లో ఇదొక తంతు అయితే మరో విచిత్రం ఏమిటంటే సీనియర్ వైద్యుని స్థానంలో మరొక వైద్యురాలు చికిత్స చేయడం నిబంధనలకు విరుద్ధమే. ఈ విషయం వెలుగులోకి వచ్చిన తూతు మంత్రముగా చర్యలు చేపట్టడం వెనుక ఆంతర్యం ఏమిటో అంతుచిక్కడం లేదు. ఇటీవల కాలంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా నకిలీ వైద్యుల నిర్వాకంపై కొరడా ఝుళి పించిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు భారత్ క్లినిక్ పై నామమాత్రపు చర్యలు చేపట్టడం విమర్శలకు దారి తీస్తుంది. భారత్ క్లినిక్ ను ఏళ్ల తరబడి ప్రముఖ వైద్యుడు కృష్ణమూర్తి కొనసాగిస్తున్నారు. వయసు రిత్యా కృష్ణమూర్తి ఇంటికే పరిమితం కావడంతో ఆయన స్థానంలో నిబంధనలకు విరుద్ధంగా అఖిల అనే వైద్యురాల్ని నియమించి వైద్యం అందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి రాజశ్రీ ఆధ్వర్యంలో గురువారం దాడులు చేశారు. అయితే ఈ దాడులలో ఏలాంటి చర్యలు తీసుకోకుండా తాత్కాలికంగా మూసివేయడం భారీగా ముడుపులు అందినట్లు సమాచారం.

# ఢిల్లీలో 27న జర్నలిస్టు నిరసన

**- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ హుస్నాబాద్ డివిజన్ twjf అధ్యక్షుడు ఎడబోయిన శ్రీనివాసరెడ్డి**



అక్కన్నపేట జులై 24 విజన్ ఆంధ్ర : జర్నలిస్టులసమస్యల పరిష్కారానికి ఈ నెల 27న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దేశవ్యాప్తనిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు ఈ నిరసన లో గతంలో రద్దు చేసిన రైల్వే రాయితీ పాసులను పునరుద్ధరించడం రక్షణ చట్టం పాములు పదవి విరమణ పొందిన జర్నలిస్టులకు జాతీయ జంక్షన్ పథకం అమలు జాతీయ మీడియా కమిటీ ఏర్పాటు తదితర డిమాండ్ల ప్రధానంగా ఉంటాయని పేర్కొన్నారు జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసనను విజయవంతం చేయాలని శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు

# మహాలక్ష్మి పథకం మాయమైంది ...?

**- ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రజా ప్రభుత్వం విఫలమైంది ...!**

**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాలు రాజన్న..**

మరిపెడ , విజన్ ఆంధ్ర : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని తాళ్ల ఊకళ్ళు గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు, ఈ సర్వేలో మహిళలకు మహాలక్ష్మి పథకం మాయం అయిపోయిందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు అయినా ఇంతవరకు అమలు చేయలేదని అన్నారు, ఇందిరమ్మ ఇండ్లు రెండవ దఫా అన్నారు, 2000 రూపాయల పెన్షన్ వాళ్లకు 4000 పెంచి ఇస్తానన్నారు, వికలాంగుల పెన్షన్ పెంచుతామని అన్నారు, ఒంటరి మహిళల పెన్షన్ ఇస్తామన్నారు,కొత్త పెన్షన్ ల మాటే ఎత్తడం లేదు, కూలీలకు కూలి బంధు 12,000 రూపాయలు ఇస్తామని మరిచారు, మహిళలకు నెలకు 2500 ఇస్తామన్నారు, నిరుద్యోగ భృతి ఇస్తామని ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు, అలాగే పలు గ్రామాలలో సైడ్ కాల్వలు , అలాగే వీధిలైట్లు వెలగడం లేదని అన్నారు, తక్షణమే అధికారులు స్పందించి పలు గ్రామాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో వారి వెంట పుల్లూరి క్రాంతి, ఇరుగు బిక్షమయ్య, తప్పెట్ల వెంకటయ్య, ఇరుగు పార్థు, తప్పెట్ల పద్మ, మట్టే వెంకటమ్మ, తప్పెట్ల లచ్చమ్మ, తప్పెట్ల ముత్తమ్మ, తప్పెట ఉదయమ్మా పాల్గొన్నారు,

## కేటీఆర్ 50వ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివప్రకాష్ ఆధ్వర్యంలో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం 50 మంది విద్యార్థులకు

**గొడుగులు, నోటు పుస్తకాలు, ఎగ్జామ్ ప్యాడ్ లు, స్టేషనరీ పంపిణీ**



శంకర్‌పల్లి; జులై 24 (విజన్ ఆంధ్ర) : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చైతన్యపురి డివిజన్ ఫణిగిరి కాలనీలో గల ఆదర్శ అనాధ శరణాలయంలోని 50 మంది విద్యార్థులకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శివప్రకాష్ గొడుగులు, నోటు పుస్తకాలు, ఎగ్జామ్ ప్యాడ్ లను పంపిణీ చేశారు. అనంతరం శివప్రకాష్ మాట్లాడుతూ కేటీఆర్ మరెన్నో ఇలాంటి పుట్టినరోజులు జరుపుకోవాలని, రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవులను అధిరోహించాలని తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని కోరుకున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఉద్యమకారులు, మహిళా నాయకులు, కాలనీ వాసులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వాల్య తండా గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా...!

**- అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి...**

**- సర్పంచ్ నాగ నాయక్**



మరిపెడ, విజన్ ఆంధ్ర : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితోనే రాష్ట్ర సమగ్ర ప్రగతి సాధ్యమవుతుందని అందుకే ప్రభుత్వం సంక్షేమంతో పాటు మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని వాల్య తండా సర్పంచ్ నాగ నాయక్ పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ( ఎం ఎన్ ఆర్ ఈ జి ఎస్) కింద మరిపెడ మండలంలోని వాల్య తండా గ్రామపంచాయతీలో సీసీ రోడ్ల నిర్మాణాన్ని చేపడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ పాలకవర్గం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని, గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని చెప్పారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రతి పనిని దశలవారీగా చేపట్టి ప్రజల అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ టాకిర్య నాయక్,వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు,

# మీసేవ ఆపరేటర్లతో కొండాపూర్ తహసీల్దార్ సమావేశం

**- ప్రతి పత్రాన్ని స్కాన్ చేసి తాసిల్దార్ కార్యాలయానికి పంపాలి.**

**- మీసేవ ఆపరేటర్లు రికార్డ్ తప్పనిసరిగా మెయింటైన్ చేయాలి.**

**- తాసిల్దార్ అశోక్**



కొండాపూర్ విజన్ ఆంధ్రరి, జూలై 24: కొండాపూర్ మండల పరిధిలోని మీసేవ కేంద్రాల నిర్వహణ, ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యత, దరఖాస్తుల సకాలంలో పరిష్కారం తదితర అంశాలపై తహసీల్దార్ మీసేవ ఆపరేటర్లతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, మీసేవ కేంద్రాలకు వచ్చే ప్రజలకు మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని, ప్రభుత్వ నిర్ణయించిన సేవా రుసుములు మాత్రమే వసూలు చేయాలని సూచించారు. దరఖాస్తులను ఆలస్యం చేయకుండా వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి, సంబంధిత శాఖలకు పంపించాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. అలాగే మీసేవ కేంద్రాల్లో తప్పనిసరిగా రేట్ల జాబితా, పని వేళలు ప్రదర్శించాలని తెలిపారు. సమావేశంలో మీసేవ ఆపరేటర్లు తమకు ఎదురవుతున్న సాంకేతిక సమస్యలు, సర్వర్ అంతరాయాలు, ఇతర ఇబ్బందులను తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రెవెన్యూ సిబ్బంది, మీసేవ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాయక్ ఖాజీ గా జామా మసీద్ ఇమామ్ షేక్ రూహుల్ అమీన్ నియామకం



అక్కన పేట్ జూలై 24విజన్ ఆంధ్ర : ఖాజీ ముఫ్తి మహమ్మద్ కరీముద్దీన్ సిద్దిపేట జిల్లా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఖాజీ, హుస్నాబాద్ పట్టణంలోని జామా మజీదు ఇమామ్ షేక్ రుహుల్ అమీన్‌ని హుస్నాబాద్ డివిజన్( హుస్నాబాద్ పట్టణం, హుస్నాబాద్ మండలం, అక్కన్నపేట మండలం, కోహెడ మండలం) లకు నియామక పత్రం అందించి నాయబ్ ఖాజీ గా నియమించినారు వారి నియామకం ఈరోజు నుండే అమలు అవుతుందని మరియు ఇక నుండి మూడు మండలాల ముస్లిం సహోదరులు వారి కుటుంబ సభ్యుల వివాహానికి(నిఖా) మరియు ఇతర కార్యక్రమాలు నిర్వహించగలరని వారి వివరాలు" షేక్ రూహుల్ అమీన్, నాయబ్ ఖాజీ జామా మస్జిద్ హుస్నాబాద్, సెల్ : 8978607185 సంప్రదించగలరు అని తెలిపినారు ఈ సందర్భంగా రహుల్ అమీన్ నియామకం పట్ల ముస్లిం సహోదరులు పెద్ద ఎత్తున హర్షం తెలియజేశారు.

# గట్టు ఇప్పలపల్లి గ్రామంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు...



తలకొండపల్లి, జూలై 24, (విజన్ ఆంధ్ర): తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి గ్రామం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కలవకుంట్ల తారకరామారావు గారి జన్మదిన వేడుకలు గట్టు ఇప్పలపల్లి గ్రామములో ఘనంగా నిర్వహించడం జరిగింది.. అలాగే ఒక నిరుపేద కుటుంబానికి చెందిన కళ్యాణ్ కార్ కృష్ణాజి అనారోగ్య సమస్యలతో బాధపడుతు ఆస్పత్రి ఖర్చుల కోసం కూడ ఇబ్బందిపడుతుండడంతో కేటీఆర్ గారి జన్మదినం సందర్భంగా గ్రామ బిఆర్ఎస్ పార్టీ ద్వారా 13000రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమములో తలకొండపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య, గ్రామ అధ్యక్షుడు ఏదుల రాజు, ఉపాధ్యక్షుడు కానుగుల జంగయ్య, మండల కృష్ణయ్య, శరత్ చంద్ర శర్మ,సాధిక్, జోలం విజేందర్, శ్రీశైలం,అనంత రాములు, కృష్ణ,బండ చంద్రయ్య, కొండల్,కృష్ణయ్య,వెంకటయ్య,ఇట్యాల నిరంజన్,ఈధమయ్య, పెద్దయ్య, రవీందర్, పురుషోత్తం, బాలయ్య,లింగం యాదవ్, రామకృష్ణ, సైదులు యాదవ్, రమేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు..

# మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య..

## - పోలీసులకు కుటుంబ సభ్యుల ఫిర్యాదు

చౌటకూర్ జూలై 24 (విజన్ ఆంధ్ర):- పుల్కల్ మండల పరిధిలోని గ్రామానికి చెందిన 24 ఏళ్ల యువకుడు మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, జూలై 24న ఇంట్లో ఉన్న యువకుడు ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు పిలిచారు. స్పందన లేకపోవడంతో తలుపు తెరిచి చూడగా, ఇంటి గదిలో చీరతో ఉరివేసుకుని కనిపించాడు.

మృతుడి అన్న తెలిపిన వివరాల మేరకు, గత కొద్ది రోజులుగా కుటుంబ సమస్యలతో పాటు వ్యక్తిగత కారణాల వల్ల యువకుడు తీవ్ర మనస్తాపానికి గురయ్యాడని పేర్కొన్నారు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు భావిస్తున్నారు.

మృతుడి మరణంపై ఎవరి పట్ల కూడా ఎలాంటి అనుమానం లేదని కుటుంబ సభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో స్పష్టం చేశారు. చట్టప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# వర్షాకాలం వచ్చే వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలి

## - ప్రతి శుక్రవారం పొడి దినం కార్యక్రమంలో పాల్గొన్న

## - డిఎంహెచ్ఓ. డాక్టర్ సంధ్యకిరణ్మై

మల్దకల్ జూలై 24(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం, ప్రతి మంగళవారం పొడి దినం కార్యక్రమంలో భాగంగ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సంధ్యకిరణ్మై, జిల్లా అదికారుల బృందం పి.ఓ.డా.ప్రసూన రాని, డిపిహేచ్ఎన్ఓ. వరలక్ష్మి స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు. వర్షాకాలంలో వాతావరణ మార్పులు, నిల్వ నీరు, దోమలు, ఈగల కారణంగ జ్వరం, జలుబు, దగ్గు, డెంగీ, మలేరియా, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులు ఎక్కువగ వ్యాపిస్తాయి వీటిని నివారించేందుకు జిల్లా ఆరోగ్య శాఖ యంత్రాంగం కార్యాచరణ చేపట్టింది. ఈ నెల 6వ తేది నుంచి పిఓ - -ఎన్సీవిబిడిసి. డాక్టర రాజు, టీమ్ పర్యవేక్షణలో జ్వర సర్వేకు శ్రీకారం చుట్టారు. క్షేత్రస్థాయిలో ఏఎన్ఎం.లు, ఆశా వర్కర్లు బృందాలుగ ఏర్పడి ఇంటింటికి వెళ్లి జ్వర తీవ్రతను గుర్తించి కట్టడి చేసేందుకు వివరాలు సేకరించారు జ్వర కేసులు ఎక్కువ ఉన్నచోట తక్షణమే వైద్య శిబిరాలు ఏర్పాటు



చేసి వైద్య సేవలు అందించాలని ఆదేశాలు జారి చేయడం జరిగింది. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో, ఏరియా ఆసుపత్రిలో,జిల్లా ఆసుపత్రిలో అవసరమైన వారికి వ్యాధి నిర్ధారించడానికి అన్ని పరీక్షలు చికిత్సలు అందుబాటులో ఉన్నాయని అన్నారు.

# పరిగి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా మహేష్ కుమార్ ఎన్నిక.

పరిగి, జూలై24( విజన్ ఆంధ్ర ): పరిగి పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జి. వెంకట్రాములు ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడిగా జాఫర్ పల్లి గ్రామ సర్పంచ్ మహేష్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథకంలో తీసుకుపోయే విధంగా పరిగి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి సహకారంతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతనని తెలిపారు. ప్రతి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టించేందుకు, ప్రతి కాలనీలో రోడ్ల నిర్మాణాలు చేపట్టి గ్రామాల అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామని అన్నారు. మండల కమిటీలో సర్పంచుల సంఘం మండల ఉపాధ్యక్షుడిగా వి గోపాల్ ప్రధాన కార్యదర్శిగా బాలరాజ్, కార్యదర్శిగా హరిచందర్, కోశాధికారి లక్ష్మీబాయి, కార్యదర్శి శంకర్, కార్యవర్గ సభ్యులు కే.యాదమ్మ, మహమ్మద్ ఆయేషా బేగం , జి. అలవేలు, కే. కమలా భాయి, సోమగారి పులిందర్, సి. వెంకటమ్మ, జె. ఎగ్ భూషన్ రెడ్డి, ఉప్పరి సోని, జి. మంజుల, ధన్సింగ్, ఆశప్ప లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజపుల్లారెడ్డి, డైరెక్టర్ నాగవర్ధన్, యూత్ కాంగ్రెస్ పరిగి పట్టణ అధ్యక్షుడు గౌతం తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి వెటర్నరీలో పిల్లికి అరుదైన శస్త్ర చికిత్స

తిరుపతి : తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతున్న పెంపుడు పిల్లిని తిరుపతి వెటర్నరీ కళాశాల వెటర్నరీ క్లినికల్ కాంప్లెక్స్ కు తీసుకురావడంతో వైద్య బృందం పరీక్షించి అరుదైన శస్త్రచికిత్స నిర్వహించి భాగుచేయడం జరిగిందని వెటర్నరీ క్లినికల్ కాంప్లెక్స్ శస్త్రచికిత్స వైద్య నిపుణులు డా.ఎం.రఘనాథ్ వివరించారు. ఈ పిల్లి తీవ్రమైన శ్వాసకోశ ఇబ్బందులు, పదే పదే వాంతులు చేయాలనే ప్రయత్నం, నీరసంగా ఉండటం, క్రమంగా ఆరోగ్య పరిస్థితి మరింత దిగజారటం వంటి లక్షణాలతో బాధపడుతోందని, స్థానిక వెటర్నరీ క్లినిక్ లో చికిత్స చేసినప్పటికీ ఎటువంటి మెరుగుదల కనిపించకపోవడంతో కేసును కళాశాల ఆసుపత్రిలోని శస్త్ర చికిత్స విభాగానికి రిఫర్ చేశారని తెలిపారు. ఈ అరుదైన శస్త్ర చికిత్స గురించి వెటర్నరీ క్లినికల్ కాంప్లెక్స్ విభాగాధిపతి ఆచార్యులు డా.ఎస్. భారతి వివరిస్తూ సమగ్ర శారీరక పరీక్షలు, కాంట్రాస్ట్ రేడియోగ్రఫీ నిర్వహించిన అనంతరం పిల్లికి డయాఫ్రం చిలిపోవడం వల్ల కడుపు భాగం, ఛాతి గుహ లోనికి జారిపోయిందన్నారు. ఈ పరిస్థితి గుండె, ఊపిరితిత్తుల పనితీరును తీవ్రంగా దెబ్బతీస్తుందన్నారు. వైద్యులు ప్రధానంగా క్లినికల్ లక్షణాలు, ఎక్స్ రే పరీక్షల ఆధారంగా వ్యాధిని నిర్ధారించడం జరిగిందన్నారు. వెటర్నరీ క్లినికల్ కాంప్లెక్స్ శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డా.ఎం.రఘునాథ్, వారి వైద్యుల బృందం ఇన్హలేషన్ అనస్థీషియా కింద అత్యవసర శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఛాతి గుహ లోనికి వెళ్ళిపోయిన



కడుపును అత్యంత జాగ్రత్తగా తిరిగి ఉదర గుహ లోనికి తీసుకువచ్చి డయా ఫ్రమ్ లో ఏర్పడిన అనేక చీలికలకు కుట్లు వేసి పునర్ నిర్మించడం జరిగిందన్నారు. శస్త్ర చికిత్స మొత్తం సమయంలో పిల్లికి తగినంత ఆక్సిజన్ అందేలా ఊపిరితిత్తులు కుచించకపోకుండా ఉండేందుకు ఇంటర్మిటెంట్ పాజిటివ్ ప్రెషర్ వెంటిలేషన్ అందించినట్లు, శస్త్ర చికిత్స అనంతరం పిల్లి అద్భుతంగా కోలుకుందని డా.భారతి తెలిపారు. తిరుపతి పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డా. పి. జగపతిరామయ్య ఈ క్లిష్టమైన శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందాన్ని అభినందించారు.

# జహీరాబాద్ అభివృద్ధికి

ప్రధాన అనుసంధాన మార్గమైన జహీరాబాద్--సంగారెడ్డి ఎన్హెచ్-65పై ట్రాఫిక్ తీవ్రంగా పెరిగిందని, ఫార్మా, ఆటోమొబైల్ పరిశ్రమల విస్తరణతో భారీ వాహనాల రద్దీ అధికమై ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రహదారిని ఆరు లేన్లుగా విస్తరించాలని విజ్ఞప్తి చేశారు. కోహీర్ మండలం దిగ్వాల్ గ్రామం వద్ద ప్రతిపాదించిన 25 మీటర్ల ఫ్లైఓవర్/అండర్పాస్ను 30 మీటర్లకు పొడిగించాలని, ఇరువైపులా సర్వీస్ రోడ్లు, స్టార్మ్ వాటర్ డ్రైనేజీ వ్యవస్థ, బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని కూడా కేంద్ర మంత్రికి వినతిపత్రంలో కోరారు. ఇది సమీప గ్రామాల ప్రజలు, విద్యార్థులు, రైతులు, ఉద్యోగుల రాకపోకలకు ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రతినిధులు జహీరాబాద్ ప్రాంత పారిశ్రామికాభివృద్ధి, ప్రజల రవాణా అవసరాలు, భద్రత అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వినతులను నితిన్ గడ్కరీ సానుకూలంగా స్వీకరించి పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు తెలిపారు.

# ప్రభుత్వ బడుల విద్యార్థుల యూనిఫామ్ తయారీ వెంటనే పూర్తి చేయాలి

## - భూగర్భ జలాల సంరక్షణకు చర్యలు వేగవంతం చేయాలి:

## - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు.

నిర్మల్ జిల్లా,జూలై 24,(విజన్ ఆంధ్ర); ప్రభుత్వ బడుల విద్యార్థులకు అందించే యూనిఫామ్ ల తయారీ వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు.

సిఎస్ సంజయ్ జాజు శుక్రవారం సాయంత్రం హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లతో యూనిఫామ్ ల తయారీ, వాతావరణ పరిస్థితులు, పంటల సాగు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, జిల్లాల వారీగా స్కూల్ యూనిఫామ్ తయారీ వివరాలను సమీక్షించారు. తయారీ పూర్తయిన వెంటనే దుస్తులను పిల్లలకు అందించాలన్నారు.

ఇటీవలి కురిసిన వర్షాలు, వాతావరణ పరిస్థితులపై సమీక్షించారు. భూగర్భ జలాల సంరక్షణకు సంబంధించి జలసిరి కార్యక్రమంలో పనులను వేగవంతం చేయాలన్నారు. ఇప్పటివరకు చేపట్టిన పనుల వివరాలను తెలుసుకున్నారు. రైతుల్లో మరింత అవగాహన కల్పించాలని వివరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ప్రతి మండలంలో ఈ నెల 27, 28, 29 తేదీలలో విత్తన మేళాలు నిర్వహించాలని అన్నారు.

జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి ఈ వీసీలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వీసీ అనంతరం అధికారులతో ఆయన మాట్లాడుతూ, భూగర్భ జలాల సంరక్షణకు సంబంధించి ప్రజల్లో మరింత విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. పెద్ద ఎత్తున ఫామ్ పాండ్ ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. యూనిఫామ్ ల తయారీ వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు.

ఈ వీసీలో డిఆర్డిఒ విజయలక్ష్మి, డీఈవో భోజన్న, డిఎంహెచ్ఓ రాజేందర్, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, సిపివో గంగారెడ్డి, ఆర్డబ్ల్యుఎస్, నీటిపారుదల ఈఈలు సందీప్, అనిల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు మానుకోవాలి

**- రూ.12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి: డా. చందుపట్ల కీర్తి రెడ్డి.**

భూపాలపల్లి జిల్లా జూలై 24 (విజన్ ఆంధ్ర ) భూపాలపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో "ఫీజుల బకాయిలు – – బీజేపీ లడాయి" సన్నాహక సమావేశాన్ని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిబ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. చందుపట్ల కీర్తి రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పూర్తిగా విస్మరించి ఇప్పుడు వారి పేరుతో రాజకీయ డ్రామాలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు.రాష్ట్రంలో రూ. 12 వేల కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉండటంతో లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఫీజులు చెల్లించకపోవడంతో పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు అప్పులు చేసి, బంగారం కుదువబెట్టి ఫీజులు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీ అవకాశవాద రాజకీయాలకు నిదర్శనమన్నారు. విద్యార్థులపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసి, సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యం ముసుగులో ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని, రైతులు, విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేసి రాజకీయ డ్రామాలకు తెరలేపుతోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక, ప్రజావ్యతిరేక విధానాలపై భారతీయ జనతా పార్టీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.అనంతరం బీజేవైఎం భవిష్యత్ కార్యాచరణ పోస్టర్ను డా. చందుపట్ల కీర్తి రెడ్డి ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి ప్రదీప్ రావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్, రాష్ట్ర నాయకులు బట్టు రవి, జిల్లా కార్యదర్శి శివరాత్రి వేణు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బూర పద్మ, బీజేవైఎం నాయకులు మహేష్, భగవాన్, లాడే శివ, వంశీ, సురేష్, శివరాజ్, హరీష్, దేవేందర్, మణికుమార్ సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్ రెడ్డి ఎర్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ మహమ్మారికి చెక్..

జ్యూట్ బ్యాగ్ల వినియోగమే శాశ్వత పరిష్కారం

-పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత

-ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్న లయన్ అన్నెం కోటిరెడ్డి



కుత్బుల్లాపూర్, జులై 24 (విజన్ ఆంధ్ర); ప్లాస్టిక్ వినియోగం రోజురోజుకు పెరుగుతూ పర్యావరణానికి, జీవావరణానికి తీవ్రమైన ముప్పుగా మారుతోందని, ఈ "ప్లాస్టిక్ మహమ్మారి" నుంచి మనల్ని మనం కాపాడుకోవాలంటే జ్యూట్ బ్యాగ్ల వినియోగాన్ని ప్రతి కుటుంబం అలవాటు చేసుకోవాలని ప్రముఖ సామాజిక సేవకుడు లయన్ అన్నెం కోటిరెడ్డి పిలుపునిచ్చారు. ప్రకృతి పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్న ఆయన, ఒకసారి వినియోగించి పారేసే ప్లాస్టిక్ సంచులు నేల, నీరు, గాలి కాలుష్యానికి ప్రధాన కారణంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పశువులు, పక్షులు, జలచరాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, చివరికి మానవ ఆరోగ్యంపైనా ప్రతికూల ప్రభావం పడుతోందని వివరించారు. జ్యూట్ బ్యాగ్లు పర్యావరణహితమైనవి, మన్నికైనవి, పునర్వినియోగానికి అనుకూలమైనవని పేర్కొన్న కోటిరెడ్డి, ప్రతి ఒక్కరూ షాపింగ్కు వెళ్లేటప్పుడు ప్లాస్టిక్ సంచులకు బదులుగా జ్యూట్ బ్యాగ్లను వెంట తీసుకెళ్లే అలవాటు చేసుకోవాలని సూచించారు. చిన్న చిన్న మార్పులతోనే పర్యావరణ పరిరక్షణలో పెద్ద ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంస్థలు సమన్వయంతో ప్రజల్లో ప్లాస్టిక్ నిర్మూలనపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు. భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన, కాలుష్య రహిత వాతావరణాన్ని అందించాలంటే ఇప్పటి నుంచే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఇంట్లో కనీసం ఒక జ్యూట్ బ్యాగ్ తప్పనిసరిగా ఉండేలా ప్రజలు చొరవ చూపాలని, పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో అందరూ భాగస్వాములు కావాలని లయన్ అన్నెం కోటిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# హుస్నాబాద్ డివిజన్ నాయబ్ ఖాజీగా షేక్ రూహుల్ ఆమీన్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జులై 24 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఖాజీ ముఫ్తి మహమ్మద్ కరీముద్దీన్ సిద్దిపేట జిల్లా ఖాజీ ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలోని జామా మజీదు ఇమామ్ షేక్ రుహుల్ అమీన్ ని హుస్నాబాద్ డివిజన్ నాయబ్ ఖాజీగా నియమించారు.ఈ సందర్భంగా డివిజన్ లోని హుస్నాబాద్ పట్టణం, హుస్నాబాద్ మండలం, అక్కన్నపేట మండలం, కోహెడ మండలాలు వీరి పరిధిలోకి వస్తాయి. మూడు మండలాల ముస్లిం వారి కుటుంబ సభ్యుల వివాహానికి(నిఖా) మరియు ఇతర కార్యక్రమాలను షేక్ రూహుల్ అమీన్, నాయబ్ ఖాజీ జామా మస్జిద్ హుస్నాబాద్, సెల్ :8978607185 సంప్రదించాలన్నారు.తనను హుస్నాబాద్ డివిజన్ నాయబ్ ఖాజీగా నియమించడానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఖాజీ ముఫ్తీ, సిద్దిపేట ఖాజీకి హుస్నాబాద్ డివిజన్ ముస్లింలకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల తర్వాత స్థానిక జామా మజీద్ లో నాయబ్ ఖాజీ అయిన సందర్భంగా స్థానిక



ముస్లిం మత పెద్దలు ఘనంగా సన్మానించారు. అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎండి హసన్, జామా మజీద్ కమిటీ అధ్యక్షులు బాషామియా, కమిటీ సభ్యులు ఎండి అయూబ్, ఎండి పషి, సయ్యద్ ఇంతియాజ్,ఎండీ షబ్బీర్,ఎండీ ఆతిఖ్ ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగ్గిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**దుకాణాలను సందర్శించి అవగాహన కల్పించిన ఈఓ అన్వర్ అలీ**

ముథోల్ :జూలై 24:విజన్ ఆంధ్ర : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ముథోల్ గ్రామ పంచాయతీ ఈఓ అన్వర్ అలీ అన్నారు. సింగిల్-యూజ్ ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగ్గించేందుకు మండల కేంద్రమైన ముథోల్ లోని పలు దుకాణాలను శుక్రవారం ఆయన సందర్శించి వ్యాపారులు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల వినియోగం వల్ల భూమి, నీరు, గాలి కాలుష్యానికి గురవడంతో పాటు పశువులు, పక్షులు, మానవ ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా గుడ్డ సంచులు, జూట్ బ్యాగులు, కాగితపు సంచులు వంటి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను వినియోగించాలని సూచించారు.

పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, ప్లాస్టిక్ రహిత ముథోల్ నిర్మాణానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.



# గణేష్ నగర్లో ఎస్ ఐ ఆర్-2026 హెల్ప్ డెస్క్ల ప్రారంభం.. ఓటర్లకు అండగా కాంగ్రెస్

**-చేరుకుపల్లి కాలనీలో హెల్ప్ డెస్క్లను ప్రారంభించిన కాంగ్రెస్ ఇన్చార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి**

**-ఓటర్ల నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం**

**-ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా సమన్వయంతో పనిచేయాలని పిలుపు**

**-ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాంగ్రెస్ పూర్తి సహకారం అందిస్తుందని హామీ**

**-మాజీ కార్పొరేటర్ కూన గౌరీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్లు**

**-కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, కార్యకర్తలు**

కుత్బుల్లాపూర్, జూలై 24 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 284 గణేష్ నగర్ డివిజన్ పరిధిలోని చేరుకుపల్లి కాలనీలో ఏర్పాటు చేసిన ఎస్ ఐ ఆర్-2026 హెల్ప్ డెస్క్ కార్యక్రమాలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. మాజీ కార్పొరేటర్ కూన గౌరీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ హెల్ప్ డెస్క్ల ద్వారా ఓటర్లకు ఎస్ ఐ ఆర్ -2026 ప్రక్రియపై అవగాహన కల్పించడం, అవసరమైన సమాచారాన్ని అందించడం, నమోదు ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, ూ×=-2026 కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఓటర్లకు అవసరమైన మార్గదర్శకత్వం, సహాయం అందించేందుకు కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ నిబంధనల మేరకు సేవలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి ఎం.డి. జాకీర్, గడ్డం రాజేందర్ రెడ్డి, ఖయ్యూమ్ పాషా, జెస్సీ, రమేష్, సురేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రామ్ చందర్తో పాటు మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం హెల్ప్ డెస్క్ల ద్వారా ఓటర్లకు అవసరమైన సమాచారం అందిస్తూ నమోదు ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

## తుంగమడుగు వాగులో కుళ్లిన స్థితిలో మృతదేహం..

### - సదాశివపేటకు చెందిన వ్యక్తిగా గుర్తింపు



కొండాపూర్ విజన్ ఆంధ్ర జులై 24: కొండాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కాపూర్ గ్రామ సమీపంలోని తుంగమడుగు వాగులో కుళ్లిన స్థితిలో ఉన్న ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన కలకలం రేపింది.ఎస్సై సోమేశ్వరి తెలిపిన వివరాల ప్రకారం, జూలై 23వ తేదీ రాత్రి సుమారు 9 గంటల సమయంలో తుంగమడుగు వాగులో మృతదేహం ఉన్నట్లు డయల్-100కు సమాచారం అందింది. సమాచారం అందుకున్న వెంటనే కొండాపూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అక్కడ సుమారు 40 నుంచి 50 సంవత్సరాల వయస్సు గల పురుషుడి మృతదేహం పూర్తిగా కుళ్లిన స్థితిలో బోర్లా పడి ఉన్నట్లు గుర్తించారు.అనంతరం క్లూస్ టీమ్ సమక్షంలో పంచనామా నిర్వహించి, జూలై 24వ తేదీ ఉదయం సుమారు 8 గంటలకు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దర్యాప్తులో మృతుడు సదాశివపేట గ్రామానికి చెందిన పెద్దాపురం నర్సింలు (తండ్రి: బాలయ్య)గా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కొండాపూర్ ఎస్ఐ సోమేశ్వరి తెలిపారు.

## ఆళ్లపల్లిలో అస్తవ్యస్తమైన విద్యా వ్యవస్థ

ఆళ్లపల్లి 24 విజన్ ఆంధ్ర : ఆళ్లపల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలల విద్యా వ్యవస్థ గాడి తప్పింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాల ఉన్న గ్రామంలోనే ఉండాల్సిన ఉపాధ్యాయులు కారులు, ఆటోలపై ప్రయాణిస్తూ విధులు నిర్వర్తిస్తున్నారు. దీంతో విద్యార్థుల చదువు తీవ్రంగా ప్రభావితమవుతోంది.స్థానిక టీచర్లకు చెడ్డపేరుమండలంలోని కొంతమంది ఉపాధ్యాయులు స్థానికంగా ఉండి క్రమం తప్పకుండా విధులు నిర్వర్తిస్తున్నా, మిగతా కొంతమంది టీచర్ల నిర్లక్ష్య ధోరణి వల్ల మొత్తం వ్యవస్థకే చెడ్డపేరు వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం ఆలస్యంగా రావడం, సాయంత్రం త్వరగా వెళ్లిపోవడం వల్ల పాఠ్యాంశాలు సక్రమంగా బోధించడం లేదని ఆరోపణలు ఉన్నాయి.

అధికారుల నిర్లక్ష్యం

ఈ విషయంపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తల్లిదండ్రులు, విద్యార్థులు కోరుతున్నారు. "ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాల ఉన్న గ్రామంలోనే నివసించి విధులు నిర్వర్తించేలా ఆదేశాలు ఇవ్వాలి" అని వారు డిమాండ్ చేస్తున్నారు.సమయానికి పాఠశాలకు రాకపోవడం, తరచుగా సెలవులు పెట్టడం వంటి కారణాలతో ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతోంది. ఫలితంగా తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారు.

ఈ అంశంపై జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ఆళ్లపల్లి మండలంలో తనిఖీలు నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను వేగంగాపూర్తిచేయాలని భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకీ యాదవ్ పిలుపు.

భూపాలపల్లిజిల్లా జులై 24 (విజన్ ఆంధ్ర ) యువతీయువకులు వెంటనే తమ ఓటును నమోదు చేసుకోవాలని ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యమైనదని, ఒక్క ఓటు కూడా వృధా కాకూడదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకీ యాదవ్ అన్నారు. భూపాలపల్లి జిల్లా ప్రెసిడెంట్ బట్టు కరుణాకర్. కాంగ్రెస్ నాయకులు, బీ ఎల్ ఎ , బీ ఎల్ ఓ సిబ్బంది తో కలిసి ఎస్ ఐ ఆర్ ఓటరు నమోదు కార్యక్రమం లో పాల్గొన్నారు . ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు సిబ్బంది పనిచేస్తుందని అన్నారు.

## ధర్మేంద్ర ప్రధాన్ ను తక్షణమే బర్తరఫ్ చేయాలని సిపిఎం నాయకుల డిమాండ్

జన్నారం, జులై 24 (విజన్ ఆంధ్ర) : కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను వెంటనే బర్ధరఫ్ చేయాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చే శారు.నీట్ పేపర్ లీకేజీకి నిరసనగా సిపిఎం జన్నా రం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు న మండలకేంద్రంలోని బస్టాండ్ వద్ద నల్ల గుడ్డలతో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజ రై మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీతో దేశంలో వి ద్యా వ్యవస్థ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఈ వైఫల్యానికి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ జవాబుదారీతనం వహిస్తూ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని లేదా ఆయనను ప దవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. పేప ర్ లీకేజీ వ్యవహారంతో తీవ్ర మనస్తాపానికి గురై దా దాపు 20 నుండి 30 మంది విద్యార్థులు ఆత్మహ త్యలు చేసుకున్నారని ఈ మరణాలకు కేంద్ర ప్రభు త్వమే పూర్తి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు .అనంతరం సిపిఎం అదిలాబాద్ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లాడుతూ లడఖ్ ప్రాంతంలో నిరాహార దీక్ష చేస్తున్న ప్రముఖ పర్యావరణవేత్త, విద్యావేత్త సోనమ్ వాంగ్‌చుక్



ఉద్యమానికి తమ సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ప్రక టించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కనకా రపు అశోక్, మండల పార్టీ కార్యద ర్శి కొండగొర్ల లిం గన్న, కె బుచ్చన్న, కమిటీ సభ్యు లు జయమ్మ, అం బటి లక్ష్మణ్, దాసర్ల రాజన్న, పోతు విజయ, జీ. రాజన్న, చంద్రమౌళి, ప్రమీల, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ మండలంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

కొండాపూర్ విజన్ ఆంధ్ర జులై 24: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను కొండాపూర్ మండలంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని సిహెచ్ కోనాపూర్ గ్రామంలోని జేపీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొని కేటీఆర్ చిత్రపటానికి నివాళులర్పించి, కేక్ కట్ చేసి ఒకరికొకరు స్వీట్లు పంచుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధికి కేటీఆర్ అందించిన సేవలు, యువతకు స్ఫూర్తిదాయకమైన నాయకత్వం, పారిశ్రామికాభివృద్ధి, ఐటీ రంగ విస్తరణలో ఆయన పోషించిన పాత్రను కొనియాడారు. భవిష్యత్తులోనూ ప్రజా సంక్షేమం కోసం ఆయన మరింత శక్తివంతంగా సేవలందించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని పార్టీ మండల అధ్యక్షులు విట్టల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మ్యాకం విఠల్, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మండల మాజీ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, సర్పంచ్‌లు మహేష్, కృష్ణ, మాజీ



సర్పంచ్‌లు జగదీశ్, నాయకులు ప్రేమానందం, లక్ష్మీరెడ్డి, మల్లా గౌడ్, కృష్ణమూర్తి, నక్కా నాగరాజు గౌడ్, గోవర్ధన్ రెడ్డి, శాంతయ్య, వసంత్, ప్రకాశ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి

కోహెడ విజన్ ఆంధ్ర జూలై 24: కోహెడ మండలంలో తంగళ్లపల్లి గ్రామ శివారులో దాదాపు 23 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ పనులను జిల్లా కలెక్టర్ కె. హైమావతి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.నిర్మాణ ప్రాంతం మొత్తం కలియ తిరిగారు.రాష్ట్రంలోనే నిర్మాణ పురోగతిలో ఖమ్మం జిల్లా తో సమానంగా అగ్రస్థానంలో కొనసాగుతుందని,23 ఎకరాల్లో అతి పెద్ద విద్యాసంస్థ నిర్మాణం కావున మంచి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణిత కాల వ్యవధిలో యుద్ద ప్రతిపాదకన పూర్తి చెయ్యాలని ఈడబ్ల్యూఐడిసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.అధునాతన సాంకేతిక విధానంలో మై-వన్ టెక్నాలజీ తో ఎలాంటి ఇటుకలు వాడకుండా ఈ కాంప్లెక్స్ ను నిర్మిస్తున్నట్లు తెలిపారు.చుట్టూ కొండల నడుమ పచ్చని చెట్ల మధ్య నిర్మితమవుతున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ రాష్ట్రంలో ఒక రోల్ మెడల్ గా నిలుస్తుందని తెలిపారు.



## మల్లేపల్లి జెడ్పీహెచ్ఎస్‌ను ఎంఈఓతో కలిసి పరిశీలించిన తహసీల్దార్...

**విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం..**

**6వ తరగతిని వెంటనే మరో గదికి మార్చాలని ఆదేశం.**

**తాసిల్దార్ అశోక్..**

కొండాపూర్ విజన్ ఆంధ్ర జూలై 24 : ఇటీవల కురిసిన భారీ వర్షాల ప్రభావంతో కొండాపూర్ మండలంలోని మల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)లో 6వ తరగతి గది ఒక వైపు గోడ దెబ్బతినడం ఆందోళనకు గురిచేసింది. ఈ విషయాన్ని గుర్తించిన తహసీల్దార్ అశోక్ ఎంఈఓ దశరథ్ తో కలిసి శుక్రవారం పరిశీలించి పరిస్థితిని స్వయంగా పరిశీలించారు.

గోడ దెబ్బతిన్న తరగతి గదిలో విద్యార్థులను కొనసాగించడం ప్రమాదకరమని భావించిన అధికారులు, రేపటి నుంచే 6వ తరగతి బోధనను పాఠశాల ఆవరణలో ఖాళీగా ఉన్న ప్రాథమిక పాఠశాల 2వ తరగతి గదికి మార్చాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. దెబ్బతిన్న గది మరమ్మతులు పూర్తయ్యే వరకు విద్యార్థుల భద్రతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే పాఠశాల భవనాన్ని పూర్తిగా పరిశీలించి, అవసరమైన మరమ్మతు పనులను అత్యవసరంగా చేపట్టేందుకు సంబంధిత అధికారులకు సమాచారం అందజేయాలని ఆదేశించారు. విద్యార్థుల ప్రాణ భద్రత విషయంలో రాజీ పడబోమని అధికారులు స్పష్టం చేశారు.



# ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

మంగపేట, విజన్ ఆంధ్ర జూలై24 :ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలోని శ్రీ ఉమాచంద్రశేఖరస్వామి దేవస్థానం ఆవరణలో శుక్రవారం మంగపేట మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి అక్కపెల్లి రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు గదాదాసు సునీల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఫోటోగ్రఫీ వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న ప్రతి ఒక్కరూ సంఘం బలోపేతానికి కృషి చేయాలని, ఐక్యతే సంఘానికి బలం అని ఆయన అన్నారు.
అనంతరం మంగపేట మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వల్లకొండ ప్రవీణ్ కుమార్ (పూర్ణ స్టూడియో), ప్రధాన కార్యదర్శిగా ఇప్పాల నరేష్ (మయూరి స్టూడియో), కోశాధికారిగా ఉగ్గుమల్ల గణేష్ (చిన్ని స్టూడియో), ఉపాధ్యక్షుడిగా లిపసుపులేటి రాజశేఖర్‌లి (ఆర్.కే. స్టూడియో), సహాయ కార్యదర్శిగా పిల్లలమర్రి కార్తీక్ (వెన్నెల స్టూడియో), ప్రచార కార్యదర్శిగా శివనేని మహేష్ (శివ స్టూడియో), ముఖ్య సలహాదారులుగా పూజారి శ్రీనివాస్, తాటి కమలాకర్, కార్యవర్గ సభ్యులుగా గోడిశాల వీర వెంకట వరప్రసాద్, అనంతుల రవి, కోడం రాజు, ఇల్లందుల రాకేష్, వల్లకొండ సాయిరాజు, ఎర్ర శ్రవణ్ కుమార్‌లను ఎన్నుకున్నారు.
ఈ సందర్భంగా నూతన ప్రధాన కార్యదర్శి ఇప్పాల నరేష్ మాట్లాడుతూ, "సంఘం బలోపేతమే మా లక్ష్యం... సభ్యుల సంక్షేమమే మా ధ్యేయం" అని అన్నారు. ఫోటోగ్రాఫర్లందరినీ ఒకే తాటిపైకి తీసుకువచ్చి సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని, సభ్యులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అవసరమైన మార్పులు, చేర్పులు తీసుకువస్తామని తెలిపారు. ప్రతి సభ్యుడికి సంఘం అండగా నిలిచేలా కృషి చేస్తామని, అందరి సహకారంతో మంగపేట ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్‌ను ఆదర్శ సంఘంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.
నూతన అధ్యక్షుడు వల్లకొండ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, "ఐక్యతే అభివృద్ధికి బాట... సంఘటిత శక్తియే విజయానికి మూలం" అని అన్నారు. ప్రభుత్వం మరియు జిల్లా సంఘం ద్వారా అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలు ప్రతి ఫోటోగ్రాఫర్‌కు చేరేలా కృషి చేస్తామని తెలిపారు. మండలంలోని ప్రతి ఫోటోగ్రాఫర్ తప్పనిసరిగా సంఘ సభ్యత్వం తీసుకుని సంఘ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ ఫోటోగ్రాఫర్ వల్లకొండ వీరయ్య, సజ్జనపు రమేష్, బండి రాకేష్, గూడూరు ప్రవీణ్, గూడెపు శ్రవణ్ కుమార్, బుడగం రాజేష్, వంకాయల రాము, సంబశివరావు, సిద్దు, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఎల్ఓ సూపర్‌వైజర్లతో తాసిల్దార్ సమీక్ష సమావేశం..

కొండాపూర్, విజన్ ఆంధ్ర జూలై 24: తహసీల్దార్ కార్యాలయంలో మిగిలి ఉన్న ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని లక్ష్యంగా బీఎల్ఓ సూపర్‌వైజర్లతో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ అశోక్ మాట్లాడుతూ, ప్రతి బీఎల్ఓ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఎన్యూమరేషన్ ఫారాలను నిర్దేశిత గడువులోగా పూర్తిగా డిజిటలైజ్ చేయాలని సూచించారు. డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా, అర్హుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే, ప్రతి రోజు పురోగతిని పరిశీలిస్తూ, పెండింగ్ పనులను వేగవంతం చేయాలని బీఎల్ఓ సూపర్‌వైజర్లకు సూచించారు. ఎన్నికల ప్రక్రియలో డేటా నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైతే క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టి డిజిటలైజేషన్ పనులను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు.

# పిటిషనర్లతో మర్యాదగా మెలగాలి

## - సీపీ అంబర్ కిషోర్ ఝా



మంగపేట, విజన్ ఆంధ్ర జూలై24 :ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలోని శ్రీ ఉమాచంద్రశేఖరస్వామి దేవస్థానం ఆవరణలో శుక్రవారం మంగపేట మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి అక్కపెల్లి రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు గదాదాసు సునీల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఫోటోగ్రఫీ వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న ప్రతి ఒక్కరూ సంఘం బలోపేతానికి కృషి చేయాలని, ఐక్యతే సంఘానికి బలం అని ఆయన అన్నారు.
అనంతరం మంగపేట మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వల్లకొండ ప్రవీణ్ కుమార్ (పూర్ణ స్టూడియో), ప్రధాన కార్యదర్శిగా ఇప్పాల నరేష్ (మయూరి స్టూడియో), కోశాధికారిగా ఉగ్గుమల్ల గణేష్ (చిన్ని స్టూడియో), ఉపాధ్యక్షుడిగా లిపసుపులేటి రాజశేఖర్‌లి (ఆర్.కే. స్టూడియో), సహాయ కార్యదర్శిగా పిల్లలమర్రి కార్తీక్ (వెన్నెల స్టూడియో), ప్రచార కార్యదర్శిగా శివనేని మహేష్ (శివ స్టూడియో), ముఖ్య సలహాదారులుగా పూజారి శ్రీనివాస్, తాటి కమలాకర్, కార్యవర్గ సభ్యులుగా గోడిశాల వీర వెంకట వరప్రసాద్, అనంతుల రవి, కోడం రాజు, ఇల్లందుల రాకేష్, వల్లకొండ సాయిరాజు, ఎర్ర శ్రవణ్ కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన ప్రధాన కార్యదర్శి ఇప్పాల నరేష్ మాట్లాడుతూ, "సంఘం బలోపేతమే మా లక్ష్యం... సభ్యుల సంక్షేమమే మా ధ్యేయం" అని అన్నారు. ఫోటోగ్రాఫర్లందరినీ ఒకే తాటిపైకి తీసుకువచ్చి సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని, సభ్యులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అవసరమైన మార్పులు, చేర్పులు తీసుకువస్తామని తెలిపారు. ప్రతి సభ్యుడికి సంఘం అండగా నిలిచేలా కృషి చేస్తామని, అందరి సహకారంతో మంగపేట ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్‌ను ఆదర్శ సంఘంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.
నూతన అధ్యక్షుడు వల్లకొండ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, "ఐక్యతే అభివృద్ధికి బాట... సంఘటిత శక్తియే విజయానికి మూలం" అని అన్నారు. ప్రభుత్వం మరియు జిల్లా సంఘం ద్వారా అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలు ప్రతి ఫోటోగ్రాఫర్‌కు చేరేలా కృషి చేస్తామని తెలిపారు. మండలంలోని ప్రతి ఫోటోగ్రాఫర్ తప్పనిసరిగా సంఘ సభ్యత్వం తీసుకుని సంఘ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మండల సీనియర్ ఫోటోగ్రాఫర్ వల్లకొండ వీరయ్య, సజ్జనపు రమేష్, బండి రాకేష్, గూడూరు ప్రవీణ్, గూడెపు శ్రవణ్ కుమార్, బుడగం రాజేష్, వంకాయల రాము, సంబశివరావు, సిద్దు, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి గల్ఫ్ మిత్రుల చేయూత



జన్నారం, జులై 24 (విజన్ ఆంధ్ర) : బాధిత కు టుంబానికి గల్ఫ్ మిత్రులు చేయూత నిచ్చారు. జ న్నారం మండలంలోని చెర్లపల్లె గ్రామానికి చెందిన పంచేర్పుల శ్రీనివాస్ గల్ఫ్ లో ఎన్నో సంవత్సరాలు పనిచేసి ఇటీవల స్వగ్రామానికి వచ్చి కుటుంబ స భ్యులతో సంతోషంగా గడపాల్సిన సమయంలో దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదం జరిగి ఆయన అ కాల మరణం చెందాడు. ఈ విషయం తెలుసుకు న్న గల్ఫ్ లోని ఆయన స్నేహితులు అందరూ ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబానికి కొంతైనా అండగా నిలవాలనే ఉద్దేశంతో అందరూ కలిసి 60,500 రూపాయలను పోగు చేసి శుక్రవారంరోజ జున శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను భర్తరఫ్ చేయాలి: వామపక్ష విద్యార్థి సంఘాలు

బెల్లంపల్లి, జూలై 24: విజన్ ఆంధ్ర : కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణమే మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు శుక్రవారం విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, ఎంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి పసులేటి వెంకటేష్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్, ఎస్ఎఫ్ఐ నాయకుడు అభిషేక్ మాట్లాడుతూ, ఢిల్లీలో పార్లమెంట్ మార్చ్ సందర్భంగా విద్యార్థులు, యువతపై లాఠీచార్జీ, బాష్పవాయువు ప్రయోగం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. విద్యార్థి ఉద్యమాలపై దమనకాండను నిలిపివేయాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంసీపీఐ(యు), ఏఐఎఫ్‌డీఎస్, పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా చూడాలి.



కుల్కచర్ల, జూలై, 24(విజన్ ఆంధ్ర): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా చూడాలని జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి జనార్దన్ తెలిపారు. కుల్కచర్ల, బండవెల్కిచర్ల ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు రికార్డులు, భోజనాన్ని పరిశీలించారు. డీటీడీవో మాట్లాడుతూ... విద్యార్థులందరూ పాఠశాలకు వచ్చే విధంగా చూడాలన్నారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా హాజరు నమోదు, ఇతర రికార్డులను సక్రమంగా నిర్వహించేలా చూడాలన్నారు. వసతిగృహ పరిసరాలన్నీ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. మెనూ ప్రకారం భోజనాన్ని వండటమే కాకుండా పరిశుభ్రతను కూడా పాటించాలన్నారు. తరగతుల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూసుకోవాలని సిబ్బందికి తెలియజేశారు. కార్యక్రమంలో వసతిగృహ అధికారి సుందర్, ఉపాధ్యాయులు రాజేందర్, సతీష్ , గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## చౌటకూర్‌లో వీధిదీపాల సమస్య తీవ్రం..

**- నాలుగు రోజులుగా అంధకారంలో వీధులు, ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**



చౌటకూర్, జూలై 24 (విజన్ ఆంధ్ర) : చౌటకూర్ మండల కేంద్రంలో గత మూడు నుంచి నాలుగు రోజులుగా వీధిదీపాలు వెలగకపోవడంతో రాత్రి వేళల్లో గ్రామమంతా అంధకారంలో మునిగిపోతోంది. సాయంత్రం నుంచి తెల్లవారుజాము వరకు చాలా వీధులు, గల్లీల్లో స్ట్రీట్‌లైట్లు పనిచేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయంలో అత్యవసర పనుల కోసం బయటకు వెళ్లాల్సి వచ్చినా భయాందోళనల మధ్య వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పాములు, తేళ్లు వంటి విషజంతువులు సంచరించే అవకాశం ఎక్కువగా ఉండటంతో చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు బయటకు రావడానికి భయపడుతున్నారని తెలిపారు.

ఈ సమస్యపై పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, "త్వరలో మరమ్మతులు చేస్తాం" అనే హామీలు తప్ప సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని సీసీ కెమెరాలు పనిచేస్తున్నప్పటికీ, వీధిదీపాలు వెలగకపోవడంతో భద్రతాపరమైన ఆందోళనలు కూడా పెరుగుతున్నాయని పేర్కొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే వీధిదీపాలను మరమ్మతు చేసి వెలిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు గ్రామపంచాయతీ అధికారులను కోరుతున్నారు. సమస్యను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## బల్క్ ల్యాండ్ సమస్యలు పరిష్కారానికి చేపట్టిన సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ రెవెన్యూ అధికారులను ఆదేశం

భూపాలపల్లి జిల్లా జులై 24 (విజన్ ఆంధ్ర) : జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బల్క్ ల్యాండ్, రీ సర్వే, సర్ ప్రక్రియపై భూపాలపల్లి డివిజన్ రెవెన్యూ డివిజన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న బల్క్ ల్యాండ్ ఇష్యూస్‌ను గ్రామాల వారీగా సర్వే నిర్వహించి నివేదికలు అందచేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. సర్వే నివేదికల ఆధారంగా సంబంధితులకు నోటీసులు జారీ చేసి సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని సూచించారు. జిల్లాలో రీ-సర్వే కొనసాగుతున్న నేపథ్యంలో బల్క్ ల్యాండ్ ఇష్యూస్ ఉన్న గ్రామాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇప్పటికే రీ-సర్వే నిర్వహించిన పైలెట్ గ్రామాల నివేదికలను వెంటనే సమర్పించాలని ఆదేశించారు.రీ-సర్వే పనుల్లో మండలాల వారీగా జీపీఓలతో సమన్వయం చేసుకుని సర్వే నిర్వహించాలని, సర్వే విధులు నిర్వహించని లైసెన్స్ సర్వేయర్లకు నోటీసులు జారీ చేయాలని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడిని ఆదేశించారు. భూ సర్వే జరుగుతున్న గ్రామాలలో రైతులు సర్వేకు సహకరించాలని సూచించారు. సర్వే జరుగుతున్న సమాచారం గ్రామంలో టామ్ టామ్ ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.జిల్లాలో సాధాబైనామా కింద మొత్తం 39,300 దరఖాస్తులు అందగా, ప్రస్తుతం 26,698 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసి వాటిని త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.



ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించిన కలెక్టర్, జిల్లాలో ఇప్పటివరకు 83 శాతం ఆన్లైన్ పూర్తి అయ్యిందని తెలిపారు. టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల్లో 99 శాతం పూర్తికాగా, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో 70 శాతం మాత్రమే జరిగిందని ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బీఎల్‌వోల నుంచి ప్రతిరోజూ పురోగతి నివేదికలు సేకరించాలని, ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహించాలని, బీఎల్ఏలు కౌన్సిలర్లను సమన్వయం చేసుకుంటూ ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బిఎల్ఏలు, బిఎల్ఓలతో సమావేశం నిర్వహించాలని, పోలింగ్ కేంద్రం వారిగా మ్యాపింగ్ కానీ జాబితా బిఎల్ఏలకు ఇవ్వాలని, వారిని భాగస్వాములను చేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్వో వసంత కుమారి, సర్వే కండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, ఈ సెక్షన్ పర్యవేక్షకులు హరి హర ప్రసాద్, భూపాలపల్లి డివిజన్ మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

**- అదనపు కలెక్టర్ భుజంగరావు**

నిజామాబాద్, జూలై 24 :(విజన్ ఆంధ్ర ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించేలా అవగాహన కల్పిస్తున్నామని అదనపు కలెక్టర్ వి.భుజంగరావు అన్నారు. పంటల మార్పిడి విధానం ద్వారా సమకూరే ప్రయోజనాల గురించి వివరిస్తూ, రైతులు ముందుకు వచ్చేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శుక్రవారం ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్య, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ, పంటల సాగు, సీజనల్ పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్య అభ్యసించే విద్యార్థులందరికీ 2 జతల ఏకరూప దుస్తులు ఆగస్టు 25వ తేదీలోగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎల్ నినో వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగు వైపు అవగాహన కల్పించి రైతులను ప్రోత్సహించాలని, కందులు, పెసర్లు, కూరగాయల పంటల సాగు శ్రేయస్కరం అని రైతులకు సూచించాలని తెలిపారు. సిజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు.

వీ.సీ అనంతరం అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులతో సమావేశమై సూచనలు చేశారు. ప్రతి రైతుకు అవగాహన కల్పించేలా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, భూగర్భ జల శాఖ అధికారులు కృషి చేయాలని, ప్రజాప్రతినిధుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక విధాలుగా తోడ్పాటును అందిస్తోందని, అర్హులైన ప్రతి రైతు ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు నిర్ణీత గడువు లోపు అందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారుల పరస్పర సమన్వయంతో పని చేస్తూ సకాలంలో విద్యార్థులు అందరికీ ఏకరూప దుస్తులు అందేలా కృషి చేయాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయన్న, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, ముఖ్య ప్రణాళిక అధికారి కిషన్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

**- అదనపు కలెక్టర్ భుజంగరావు**



నిజామాబాద్, జూలై 24 :(విజన్ ఆంధ్ర ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించేలా అవగాహన కల్పిస్తున్నామని అదనపు కలెక్టర్ వి.భుజంగరావు అన్నారు. పంటల మార్పిడి విధానం ద్వారా సమకూరే ప్రయోజనాల గురించి వివరిస్తూ, రైతులు ముందుకు వచ్చేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శుక్రవారం ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్య, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ, పంటల సాగు, సీజనల్ పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్య అభ్యసించే విద్యార్థులందరికీ 2 జతల ఏకరూప దుస్తులు ఆగస్టు 25వ తేదీలోగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎల్ నినో వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగు వైపు అవగాహన కల్పించి రైతులను ప్రోత్సహించాలని, కందులు, పెసర్లు, కూరగాయల పంటల సాగు శ్రేయస్కరం అని రైతులకు సూచించాలని తెలిపారు. సిజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు.

వీ.సీ అనంతరం అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులతో సమావేశమై సూచనలు చేశారు. ప్రతి రైతుకు అవగాహన కల్పించేలా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, భూగర్భ జల శాఖ అధికారులు కృషి చేయాలని, ప్రజాప్రతినిధుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక విధాలుగా తోడ్పాటును అందిస్తోందని, అర్హులైన ప్రతి రైతు ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు నిర్ణీత గడువు లోపు అందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారుల పరస్పర సమన్వయంతో పని చేస్తూ సకాలంలో విద్యార్థులు అందరికీ ఏకరూప దుస్తులు అందేలా కృషి చేయాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయన్న, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, ముఖ్య ప్రణాళిక అధికారి కిషన్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మై భారత్ లక్ష్యసాధనకు శాఖల సమన్వయమే కీలకం

**-మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో జిల్లా సలహా, సమన్వయ కమిటీల ఏర్పాటు**

**-80,044 మంది యువత నమోదు లక్ష్యంగా కార్యాచరణకు శ్రీకారం**

**-15--29 ఏళ్ల యువత మై భారత్ పోర్టల్‌లో నమోదు కావాలని పిలుపు**

**-విద్యాసంస్థలు, గ్రామ పంచాయతీలు, యువజన సంఘాలతో విస్తృత అవగాహన కార్యక్రమాలు**

**-స్వచ్ఛంద సేవ, నాయకత్వ వికాసానికి మై భారత్ వేదిక**

**-'వికసిత్ భారత్' పోస్టర్‌ను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

కుత్బుల్లాపూర్, జూలై 24 ( విజన్ ఆంధ్ర): దేశ నిర్మాణంలో యువతను చురుకైన భాగస్వాములుగా తీర్చిదిద్దే 'మై భారత్' కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మై భారత్' జిల్లా సమీక్ష సమావేశంలో



ఆయన పాల్గొని అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. జిల్లాలో మై భారత్ కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు జిల్లా కలెక్టర్ ఆమోదంతో జిల్లా సలహా కమిటీ (ఊాూజ), లిజిల్లా సమన్వయ కమిటీ (ఊూజ)లిలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 15 నుంచి 29 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత మై భారత్ పోర్టల్లో నమోదు చేసుకొని స్వచ్ఛంద సేవ, నాయకత్వ వికాసం, నైపుణ్యాభివృద్ధి, ఇంటర్న్‌షిప్‌లు, సామాజిక సేవా కార్యక్రమాలు, దేశాభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. మల్కాజిగిరి జిల్లాకు 80,044 మంది యువత నమోదు లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిందని వెల్లడించిన ఆయన, ప్రతి శాఖకు ప్రత్యేక లక్ష్యాలను కేటాయించి నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రతి అర్హ యువకుడు మై భారత్ పోర్టల్‌లో నమోదు అయ్యేలా కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఐటీఐలు, పాలిటెక్నిక్‌లు, పాఠశాలలు, పురపాలక సంస్థలు, గ్రామ పంచాయతీలు, ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సీసీ, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, యువజన క్లబ్‌లు, స్వయం సహాయక సంఘాల ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ బి. స్నేహల్ జ్ఞానేశ్వర్ బసుత్కర్ మాట్లాడుతూ, యువతలో స్వచ్ఛంద సేవా భావం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతను పెంపొందించి దేశ నిర్మాణంలో భాగస్వాములను చేయడమే మై భారత్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. అనంతరం అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జిల్లా అధికారులతో కలిసి 'వికసిత్ భారత్' పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ సి. శివప్రసాద్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ డి. వినయ్ కుమార్, జిల్లా యువజన సేవలు, క్రీడల ఇన్‌చార్జి అధికారి రేణుకాదేవి, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివరావు, ఎన్‌ఎస్‌ఎస్ నోడల్ అధికారి డా. ఎం. హరిప్రసాద్, ఎన్‌సీసీ నోడల్ అధికారి డా. సాహుల్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నోడల్ అధికారి ఎ. శ్రీలత, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి మోసెస్, జిల్లా ఉపాధి అధికారి ఎం. రాధిక, మై భారత్ ప్రతినిధి దాసరి శ్రీశైలంతో పాటు పలువురు జిల్లా అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

పుల్కల్ మండలంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విస్తృత పర్యటన

## కేజీబీవీ, పీహెచ్‌సీ తనిఖీ, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనుల పరిశీలన

చౌటకూర్ జూలై 24 (విజన్ ఆంధ్ర) :-- విద్యార్థులకు నాణ్యమైన విద్య, సురక్షిత వాతావరణం కల్పించ డానికి సంబంధిత అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. శుక్రవారం కలెక్టర్ పుల్కల్ మండలంలో పర్యటించి మండల కేంద్రంలోనీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , బస్వాపూర్ పరిధిలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ పనులను పరిశీలించారు. ముందుగా బస్వాపూర్ పరిధిలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తదుపరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించిన కలెక్టర్, నూతనంగా నిర్మించిన పి హెచ్ సి భవనాన్ని పరిశీలించారు. భవనాన్ని త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, త్వరగా మంత్రి చేత ప్రారంభించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. అనంతరం పుల్కల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ పాఠశాల ఆవరణ, డార్మిటరీ, తరగతి గదులు, స్టోర్‌రూమ్, వంటశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఈగలు, దోమలు పెరగకుండా పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా పరిశుభ్రతను పాటిస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థినులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. విద్యార్థినుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని పాఠశాల నిర్వాహకులను ఆదేశించారు. 6వ తరగతి విద్యార్థినులతో ప్రత్యక్షంగా మాట్లాడిన కలెక్టర్, వారితో పాఠ్యాంశాలను చదివించి అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థినులకు నోట్‌బుక్‌లను అందజేశారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని వారికి ఉద్బోధించారు. కలెక్టర్ వెంట ఆయా కార్యక్రమాల్లో సంబంధిత శాఖల అధికారులు, ఎం ఈ ఓ, కేజీబీవీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఇంజనీరింగ్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సుల్తాన్పూర్ లో రైతులకు వ్యవసాయ అవగాహన కార్యక్రమం

**- గ్రామ సామాజిక, వనరుల పటాల ద్వారా విద్యార్థుల విశ్లేషణ**

చౌటకూర్ జూలై 24 (విజన్ ఆంధ్ర ):- సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల సుల్తాన్పూర్ గ్రామం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ విద్యార్థినులు గ్రామీణ వ్యవసాయ కార్యాచరణ అనుభవ కార్యక్రమం (=ూఔజు)లో భాగంగా శుక్రవారం చౌటకూర్ మండలంలోని సుల్తాన్పూర్ గ్రామంలో రైతులకు వ్యవసాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామ సామాజిక పటం, వనరుల పటం, కాలక్రమ పటం, పంటల పటం తదితర గ్రామ పటాలను రూపొందించి, గ్రామంలోని సహజ వనరులు, వ్యవసాయ పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, వివిధ పంటల సాగు విధానాలు, పంటల నిర్వహణపై రైతులకు సవివరంగా అవగాహన కల్పించారు. అలాగే గ్రామ సామాజిక చిత్రాన్ని రూపొందించి గ్రామ నిర్మాణం, వనరులు మరియు వ్యవసాయ పరిస్థితులను వివరించారు.

కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కే. శంకర్, మండల ప్రత్యేక అధికారి వసంత కుమారి పాల్గొని విద్యార్థుల సేవలను అభినందించారు. అనంతరం సుల్తాన్పూర్ గ్రామపంచాయతీ పరిధిలో విద్యార్థులు రూపొందించిన గ్రామ సామాజిక పటాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పావని, సర్పంచ్ గీతా రమేష్, ఉపసర్పంచ్ మహేష్, శ్రీనివాస్ రెడ్డి, ఏపీఓ రామ్మోహన్ , వ్యవసాయ కళాశాల విద్యార్థులు, గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగ యువతకు మరో సువర్ణావకాశం

**- జూలై 27న మేడ్చల్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో మెగా ఉద్యోగ మేళా**

**- డిజిటల్ కస్టమర్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు**

**- పదో తరగతి నుంచి డిగ్రీ వరకు విద్యార్హత కలిగిన వారికి అవకాశం**

**- ఫ్రెషర్లు, అనుభవం ఉన్న అభ్యర్థులకు సమాన ప్రాధాన్యం**

**- నెలకు రూ. 16,722 టేక్ హోమ్ వేతనంతో పాటు నైట్ షిఫ్ట్ అలవెన్స్**

**- హెచ్‌ఆర్, క్లయింట్ ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక.. రెండు రోజుల్లోనే ఉద్యోగంలో చేరే అవకాశం**

కుత్బుల్లాపూర్, జూలై 24 (విజన్ ఆంధ్ర): మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు మరో ఉపాధి అవకాశాన్ని కల్పిస్తూ ప్రత్యేక ఉద్యోగ నియామక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం. రాధిక తెలిపారు. కార్ప్‌వన్ గ్లోబల్ సొల్యూషన్స్ (నాట్‌సాఫ్ట్ కంపెనీ అనుబంధ సంస్థ)లో డిజిటల్ కస్టమర్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీ కోసం ఈ మెగా ఉద్యోగ మేళాను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులు వాయిస్ ప్రాసెస్ (ఇన్‌బౌండ్, అవుట్‌బౌండ్) విభాగంలో విధులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. వినియోగదారులతో టెలిఫోన్ ద్వారా మాట్లాడటం, వారి సమస్యలకు పరిష్కారాలు సూచించడం, కస్టమర్ వివరాలను సీఆర్‌ఎమ్ సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేయడం వంటి బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ఈ ఉద్యోగాలకు పదో తరగతి, ఇంటర్మీడియట్ లేదా ఏదైనా డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఫ్రెషర్లు, అనుభవం ఉన్న అభ్యర్థులకు సమాన అవకాశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంగ్లీష్, హిందీ భాషల్లో మాట్లాడగల సామర్థ్యంతో పాటు మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలు ఉండటం తప్పనిసరిగా అవసరమని స్పష్టం చేశారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 16,722 టేక్ హోమ్ వేతనం అందించడంతో పాటు నైట్ షిఫ్ట్ అలవెన్స్, సంస్థ నిబంధనల ప్రకారం ఇతర సౌకర్యాలు కూడా కల్పించనున్నట్లు తెలిపారు. అభ్యర్థుల ఎంపికను హెచ్‌ఆర్ ఇంటర్వ్యూ, క్లయింట్ ఇంటర్వ్యూ ద్వారా నిర్వహించి, ఎంపికైన వారికి రెండు రోజుల్లోనే ఉద్యోగంలో చేరే అవకాశం కల్పిస్తామని వెల్లడించారు.

ఇంటర్వ్యూ వివరాలు

తేదీ: జూలై 27, 2026 (సోమవారం)

సమయం: ఉదయం 10.30 గంటలకు

వేదిక: ప్లాట్ నంబర్--1, ఆస్బెస్టాస్ స్టాఫ్ కాలనీ, ఎస్‌బిహెచ్ బ్యాంకు పైభాగం, మాయాబజార్ హోటల్ సమీపంలో, ఖార్ఖానా, సికింద్రాబాద్ -- 500026.

అభ్యర్థులు బయోడేటా, ఆధార్ కార్డు, విద్యార్హతల ధ్రువపత్రాలు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు వెంట తీసుకురావాలని అధికారులు సూచించారు. పీజీ చదువుతున్న విద్యార్థులకు పరీక్షల అవసరాల దృష్ట్యా ఆరు రోజుల పరీక్షా సెలవు సౌకర్యం కూడా కల్పించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9866465024 లేదా 6305449597 నంబర్లను సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాధిక సూచించారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి ఉద్యోగాన్ని సాధించాలని ఆమె పిలుపునిచ్చారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకు టిడబ్ల్యూజేఎఫ్ నిరంతర పోరాటం

**- కూకట్‌పల్లి నియోజకవర్గ మహాసభలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య**

కూకట్‌పల్లి (విజన్ ఆంధ్ర) జూలై 25: జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఆ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య పేర్కొన్నారు. కూకట్‌పల్లిలోని ఏఎస్ రాజు నగర్ కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన కూకట్‌పల్లి నియోజకవర్గ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలోని అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు అందించడంతో పాటు జర్నలిస్టుల సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయంలో ప్రభుత్వం



ఆలస్యం చేస్తోందని విమర్శించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం టిడబ్ల్యూజేఎఫ్ ప్రారంభం నుంచి నిరంతరం ఉద్యమిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ, జర్నలిస్టుల ఐక్యతే వారి సమస్యల పరిష్కారానికి ప్రధాన బలం అని అన్నారు. జర్నలిస్టులను విభజించే ప్రయత్నాలు వారి హక్కుల సాధనకు ఆటంకం కలిగిస్తాయని, అందరూ సంఘటితంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని సూచించారు. అనంతరం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం ప్రతిపాదించిన కూకట్‌పల్లి నియోజకవర్గ కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

**నూతన కమిటీ ఎన్నిక**

కూకట్‌పల్లి నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎర్ర యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా నాగుల అంజిబాబు, కోశాధికారిగా షబ్బీర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బొమ్మ గోపి, కార్యవర్గ సభ్యులుగా నవీన్, సుజాత, నాగరాజు గౌడ్, శ్యాంసుందర్, సైదులు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్టు విద్యా వెంకట్, టిడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు దామెర జగదీశ్వర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాగరాజు గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ రవికుమార్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు వంగాల కొండల్ రెడ్డి, చైతన్య రెడ్డి తదితరులు పాలొన్నారు.

# రాహుల్ గాంధీ వైఖరిపై బీజేపీ నిరసన

## -కూకట్‌పల్లిలో దిష్టిబొమ్మ దహనం



కూకట్‌పల్లి (విజన్ ఆంధ్ర) జూలై 25: ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ చౌరస్తాలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు చిన్నగాలోల్ల రాజు ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువమోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్ పాల్గొని మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాహుల్ గాంధీ వ్యవహార శైలిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నీట్ అంశంపై పార్లమెంట్‌లో చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ సభా కార్యక్రమాలను అడ్డుకోవడం సమంజసం కాదని వ్యాఖ్యానించారు. దేశంలో అస్థిరత సృష్టించే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని దేశ ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవీందర్ రావు, నాయకులు నర్సింగ్ యాదవ్, వెంకటస్వామి రెడ్డి, అంజి, భరత్, స్వప్న, జ్యోతి, శ్రీను, అనిత, ప్రకాష్, కార్తీక్, ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి, జయప్రకాశ్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల వ్యర్థాలతో కలుషితమవుతున్న మంజీరా

**- చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల ఆవేదన**

**- పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారుల నిర్లక్ష్యంతో కలుషిత నీటి విడుదల.. ప్రజల్లో ఆందోళన**

చౌటకూర్ జూలై 24 (విజన్ ఆంధ్ర):– సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని శివంపేట గ్రామ శివారులో ప్రవహిస్తున్న మంజీరా నది పరిశ్రమల నుంచి విడుదలవుతున్న వ్యర్థ జలాలతో తీవ్ర కాలుష్యానికి గురవుతోందని గ్రామస్థులు, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు సాగు, తాగునీటి అవసరాలను తీర్చిన మంజీరా నది ప్రస్తుతం పరిశ్రమల కాలుష్యంతో తన సహజ స్వరూపాన్ని కోల్పోతోందని వారు ఆరోపిస్తున్నారు. గ్రామస్థుల కథనం ప్రకారం, శివంపేట పరిసర ప్రాంతాల్లోని కొన్ని పరిశ్రమలు నిబంధనలకు విరుద్ధంగా పైప్‌లైన్ల ద్వారా రసాయన వ్యర్థ జలాలను నేరుగా మంజీరా నదిలోకి విడుదల చేస్తున్నాయని ఆరోపించారు. దీంతో నది నీరు కలుషితమై నురగలు కక్కడం, దుర్వాసన వెదజల్లడం జరుగుతోందని తెలిపారు.

ఈ కాలుష్య ప్రభావంతో నదిలో చేపలు పెద్ద ఎత్తున మృతి చెందుతున్నాయని, కలుషిత నీటిని తాగిన పశువులు అనారోగ్యానికి గురవుతున్నాయని గ్రామస్థులు పేర్కొన్నారు. శివంపేట, లింగంపల్లి, కొర్పోల్ తదితర గ్రామాల పరిధిలో చేపల మరణాలతో మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. కాలుష్య జలాలు భూగర్భ జలాల్లోకి చేరి వ్యవసాయ భూములు కూడా ప్రభావితమవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంట దిగుబడులు తగ్గిపోవడంతో పాటు



ప్రజల ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం పడుతోందని తెలిపారు.

ఈ సమస్యపై గతంలో పలుమార్లు కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం చూపలేదని గ్రామస్థులు ఆరోపించారు. అధికారులు వచ్చి పరిశీలించినా పరిస్థితిలో మార్పు లేదని, పరిశ్రమల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఇటీవల మంజీరాలో కలుస్తున్న నీటి నమూనాలను సేకరించి కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్థులు తెలిపారు. నీటిని శాస్త్రీయంగా పరీక్షించి, అది రసాయన వ్యర్థ జలమేనని తేలితే సంబంధిత పరిశ్రమలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

గమనిక: పరిశ్రమల వల్ల కాలుష్యం జరుగుతోందన్న ఆరోపణలు గ్రామస్థుల వాదనల ఆధారంగా వెల్లడించబడ్డాయి. దీనిపై సంబంధిత పరిశ్రమల యాజమాన్యాలు లేదా అధికారుల స్పందన రావాల్సి ఉంది.

# చిన్నతుండ్లలో పేదలకు ఇంటి స్థలాలు చూపించాలి

**- ఎమ్మెల్యే మల్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి**

**- సీపీఐ(ఎం) పార్టీ గ్రామ శాఖ కార్యదర్శులు మస్కు రూపేందర్, భగత్**

**- యాచారం తహసీల్దార్ అయ్యప్పకు సీపీఐ(ఎం) నేతల వినతి**

ఇబ్రహీంపట్నం, జూలై 24 (విజన్ ఆంధ్ర ) : యాచారం మండలం చిన్నతుండ్ల గ్రామంలో 327 సర్వే నెంబర్లో గల 5 ఎకరాల 10 గుంటల భూమిని ఇండ్ల స్థలాల కోసం కేటాయించి, సర్టిఫికెట్లు ఇచ్చిన భూమిలో ఇంటి స్థలాలు చూపించాలని సీపీఐ(ఎం) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ అయ్యప్పకు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు మాట్లాడుతూ... గతంలో 1983లో 121 గజాల చొప్పున ఇండ్ల స్థలాలు ఇచ్చారని అన్నారు. అలాగే 2006లో మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మస్కు నర్సింహ సమక్షంలో అట్టి 121గజాల స్థలం కాస్త 60 గజాలకు కుదించి 167 మందికి పట్టా సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. కానీ నేటికీ ఆ యొక్క స్థలాలు కాగితాలకే పరిమితమైన తప్ప పేదవారికి చెందలేదన్నారు. గతంలో మంచిరెడ్డి



కిషన్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వారికి కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుత శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి కూడా ఎన్నికల సమయంలో గెలిచిన ఆరు నెలల సమయంలోనే ఆ యొక్క భూమిలో పేదవారికి ఇండ్ల స్థలాలు చూపించి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని హామీ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కావున ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. పేద ప్రజల తరుపున ఎర్రజెండా ఎల్లప్పుడూ పోరాడుతుందన్నారు. అనేకసార్లు కేవలం వినతి పత్రాలకు, హామీలకే పరిమితం అవుతునవి తప్ప కానీ పేదవారికి మాత్రం ఇండ్ల జాగలు ఇవ్వడంలో ప్రభుత్వాలు విఫలం అవుతూనే ఉన్నాయని వాపోయారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆ 5 ఎకరాల 10 గుంటలలో పేదవారికి ఇంటి జాగాలు చూయించి, ఇందిరమ్మ ఇల్లు కట్టించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరోసారి పేద ప్రజల కోసం కేటాయించిన ఇండ్ల స్థలాలు పేదలకు ఇచ్చేంతవరకు సీపీఐ(ఎం) పార్టీ పోరాటం చేస్తుందని చెప్పారు. అదేవిధంగా ఇండ్ల స్థలాల కోసం 27న చలో కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ శాఖ కార్యదర్శులు మస్కు మహేందర్, మస్కు భగత్, పార్టీ సీనియర్ నాయకులు విజయ్ కుమార్, సామర్తి జగన్, వినోద్ కుమార్, నాగని నరసింహ, బోర్ర కుమార్, సామర్తి సత్తయ్య, నాగని అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి పర్యటనలో భాగంగా.దేశ రక్షణకు నిలిచిన మహిళా శక్తి... ప్రజా సేవలో నిలిచిన మంత్రి కొండ సురేఖ కి మహిళా జవాన్ సెల్యూట్..



ఎక్కడ పచ్చటి గడ్డి లేక...మేత దొరకకపోవడంతో చెత్త వ్యర్థాలను తింటున్న ఆవు....

# ఢిల్లీ విద్యార్థుల పై లాఠీచార్జీకి నిరసనగా ఇందిరా పార్క్‌లో బీఆర్ఎస్ ధర్నా

**కేటీఆర్ ఆధ్వర్యంలో ఆందోళనలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా నేతలు**
**-ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు బీఆర్ఎస్ గళం**
**-ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో కలిసి పాల్గొన్న వీరారెడ్డి నరేందర్ రెడ్డి**
**-విద్యార్థులపై బలప్రయోగాన్ని తీవ్రంగా ఖండించిన నాయకులు**
**-విద్యార్థుల స్వేచ్ఛను అణచివేసే చర్యలు ఆమోదయోగ్యం కావని స్పష్టం**
**-ఢిల్లీ ఘటనపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించిన బీఆర్ఎస్**
**-ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

కుత్బుల్లాపూర్, జులై 24 (విజన్ ఆంధ్ర)ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కే.టి. రామారావు (కేటీఆర్) ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన ధర్నా-నిరసన కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ శంభీపూర్ రాజు గారితో కలిసి బీఆర్ఎస్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న విద్యార్థులపై బలప్రయోగానికి పాల్పడటం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తమ అభిప్రాయాలను వ్యక్తపరచడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధ హక్కు అని, అలాంటి హక్కులను అణచివేసే చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వాలు, వారిపై లాఠీచార్జీలకు పాల్పడటం సరైన విధానం కాదని వారు విమర్శించారు. విద్యార్థుల గొంతును అణచివేయాలనే ప్రయత్నాలను బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని





స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ, విద్యార్థుల హక్కులను గౌరవించే విధంగా ప్రభుత్వాలు వ్యవహరించాలని, భిన్నాభిప్రాయాలను అణచివేయకుండా చర్చల ద్వారా సమస్యలకు పరిష్కారం చూపాలని బీఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విద్యార్థులకు సంఘీభావం ప్రకటించారు.

# అంగరంగ వైభవం-ఆశాడి ఉత్సవం

మర్కుక్ జూలై 24,(విజన్ ఆంధ్ర ) : పాండురంగ ఆశ్రమంలో 95వ ఆశాడి త్రిరాత్రోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.ఆశ్రమ ప్రాంగణంలో నెలకొల్పిన భక్తుల విగ్రహాలకు తొలుత పూజ చేసి పూలహారాలు వేసి భక్తోత్సవాన్ని సంప్రదాయబద్ధంగా ప్రారంభించారు.గణపతి పూజా పుణ్యాహవాచనంతో క్రతువు మొదలైంది.అనంతరం అఖండ భవనామ కార్యక్రమం భక్తి పూర్వకంగా ప్రారంభమైంది.శుక్రవారం ఉదయం ప్రారంభమైన ఈ భగవాన్ నామం మూడు రోజుల పాటు నిర్విరామంగా పగలు రాత్రి లేకుండా నిరంతరం కొనసాగుతుంది.అఖండ భగవాన్ నామం మొదలుకాగానే రుక్మిణీ పాండురంగ మూలవర్యులకు క్షీరాభిషేకం పురుష సూక్త విధాన పూజ విశేష పుష్పార్చన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు భోజన ప్రసాదాన్ని స్వీకరించారు.మధ్యాహ్నం వరకు ఈ కార్యక్రమాలు ముగియగానే సాదమంటపంలో సాంస్కృతిక కార్యక్రమాలు మొదలయ్యాయి.హరికథ కవిరాజు రుక్మాబట్ల నరసింహస్వామి తనయుడు సత్యనారాయణ శర్మ చే తందనాన రామాయణ గానం సభికులను ఆకట్టుకుంది.అనంతరం రఘురామశాస్త్రి పౌత్రుడు సోమనాధ సిద్ధాంతిచే ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం కొనసాగింది.అనంతరం తిగుళ్ల వాసుదేవ శర్మ బావానంద చరిత్ర కథాగానామ్ చేశారు.రాత్రికి వావిలాల నాగరాణి భాగవతారిని హరికథ అమృతం కొనసాగింది.అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి,స్థానిక సిఐ,ఎస్ఐ పోలీస్ సిబ్బంది వచ్చి పాండురంగ స్వామి దర్శించుకున్నారు.తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని,శనివారం తొలి ఏకాదశి సందర్భంగా పాండురంగ స్వామికి ప్రత్యేక పూజ అలంకారం ఉంటాయని,ఉపవాస దీక్ష చేపట్టిన భక్తుల కోసం నిరంతరం ఉపహారం తేనీరు అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు.శని,ఆదివారాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొనే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# శ్రీ దుర్గా మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన డాక్టర్ పి. నాగిరెడ్డి

కూకట్‌పల్లి (విజన్ ఆంధ్ర) జూలై 25: కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ దీన్ దయాళ్ నగర్ కాలనీలోని శ్రీ దుర్గా మాత ఆలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్, భారత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని ప్రార్థించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు తూము సంతోష్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ విజయ్ భాస్కర్ రెడ్డి, నాగరాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్ట్ ప్రజాస్వామ్యంపై దాడి

**కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల గొంతును అణిచివేయాలని చూస్తుంది**

**యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వరిగంతం కృష్ణ**

విజన్ ఆంధ్ర హత్నూర ఏఐసీసీ అగ్రనేత లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ఢిల్లీలో శాంతి యుతంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమం సందర్భంగా ఆయనను అరెస్టు చేయడం పై హత్నూర మండల్ దౌల్తాబాద్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ మరియు ఎన్ఎస్ఐ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ డిస్ట్రిక్ జనరల్ సెక్రెటరీ వరిగుంతం కృష్ణ మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలకు రాజ్యాంగం స్ఫూర్తికి విరుద్ధమని వరిగుంతం కృష్ణ తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో ప్రతిపక్ష నాయకులు సైతం శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును హరిస్తూ కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం ఆందోళనకరమనే అన్నారు రాహుల్ గాంధీ వంటి జాతీయ నాయకుడికి భద్రత ప్రజాస్వామ్య హక్కులకు గౌరవంలేని పరిస్థితి ఉంటే సామాన్య ప్రజలు విద్యార్థులకు ఎలాంటి రక్షణ కల్పిస్తారు అని కేంద్రాన్ని ప్రశ్నించారు అదేవిధంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సందీప్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షలాదిమంది విద్యార్థులు భవిష్యత్తును ప్రభావితం చేసే నీట్ పరీక్షల నిర్వహణలో మోడీ ప్రభుత్వం పదేపదే విఫలం అవుతుందని విమర్శించారు ప్రశ్న పత్రాల లీకేజీలు నిర్వహణలో లోపాలు విద్యార్థుల ఆందోళనను పట్టించుకోకపోవడం వంటి అంశాలను పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు గత కొన్ని రోజులుగా దేశ రాజధాని ఢిల్లీలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి విద్యార్థులను తమ న్యాయమైన డిమాండ్లను కోసం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే వారి దేశద్రోహులుగా చిత్రీకరించే ప్రయత్నాలు చేయడం ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చే చర్య అని సందీప్ పేర్కొన్నారు ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్క పౌరునికి రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కులను అన్ని దానిని అణచివేయడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు ప్రజల గొంతులను నిలిచివేయడం ప్రతిపక్షాలపై కక్ష సాధింపు రాజకీయాలు చేయడం విద్యార్థులను సమస్యల నిర్లక్ష్యం చేయడం వంటి చర్యలతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా విశ్వాసాన్ని కోల్పోతుందని అన్నారు ప్రజాస్వామ్య ని రాజ్యాంగాన్ని దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని ప్రజా వ్యతిరేక విధానాలను తగిన సమయంలో ప్రజలే ప్రజాస్వామ్య బద్ధంగా సమాధానం చెప్తారని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వరిగుంతం కృష్ణ అన్నారు ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కులను అనుసరించడం దేశ రాజ్యాంగ స్ఫూర్తి విరుద్ధం విద్యార్థుల భవిష్యత్తులతో రాజీ పడే ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరు అన్నారు అదేవిధంగా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ రాహుల్ గాంధీ గారి కోసం నిరంతరం ప్రధానమంత్రి చేయడం కోసం కష్టపడతారని తెలిపారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ యూత్ కాంగ్రెస్ పాల్గొన్నవారు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అరిగేసాయి నియోజవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయకులు కృష్ణారెడ్డిహత్నూర మండల్ ఉపాధ్యక్షులు మధు మరియు అశ్విని ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు ఆంజనేయులు మరియు పల్లి గారి సాయి నర్సాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మరియు దౌల్తాబాద్ వాడు సభ్యులు శ్రీను యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అడ్డు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు సతీష్ పటేల్ మహేందర్ యాదవ్ తర్లంపేట్ వార్డు సభ్యులు విక్రమ్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఫరూక్ మరియు ఎన్ ఎస్ యు ఐ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు




# నూతన మీ సేవా కేంద్రం ప్రారంభం

గాదిగూడ,మండల కేంద్రంలోని మెడిగూడ గ్రామపంచాయతిలో ఆత్రం భీంరావ్ కు నూతనంగా మంజూరైనా మీ సేవ కేంద్రాని శు క్రవారం గాదిగూడ మండల తహసీల్దార్ సత్యనారాయణ,ఎంపీడీఓ శ్రీనివాస్,ఎస్సై రమ్య, ఇంద్రవెల్లి మార్కెట్ కామిటి చైర్మన్ సోయం మారుతి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ నూతన మీ సేవ కేంద్రం ప్రారంభించడం స్థానిక ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేస్తుంది అన్నారు. వారి వెంట గాదిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిడాం వామన్,గాదిగూడ మండల బిఆర్ఎస్ మాజీ వైస్ ఎంపీపీ మారశ్వనే యోగేష్,మాజీ అధ్యక్షులు గేడం పర్సురాం,ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పెందోర్ సంతోష్,మార్కెట్ డైరెక్టర్ ఆడే గణేష్,మాజీ ఎంపీటీసీ వసులే దావజీ,మెస్రం జైయవంత రాధి మాజీ సర్పంచ్,తదితరులు పాల్గొన్నారు.

# ఆకాడి పండుగ వేళ రూ.80 వేల నష్టం..

## - రైతు కుటుంబంలో విషాదం

గాదిగూడ,జులై 23(విజన్ ఆంధ్ర):ఒకవైపు గ్రామమంతా ఆకాడి పండుగ సంబరాల్లో మునిగితేలుతుండగా మరోవైపు ఓ రైతు ఇంట విషాదం నెలకొంది.గాదిగూడ మండలంలోని దాబా (కే) గ్రామానికి చెందిన రైతు సోయం మోతిరామ్కు చెందిన వ్యవసాయ ఎద్దు గురువారం పాముకాటుకు గురై మృతి చెందింది. సుమారు రూ.80 వేల విలువైన ఎద్దు చనిపోవడంతో రైతు కుటుంబం తీవ్ర ఆవేదనలో మునిగిపోయింది.కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, వ్యవసాయ పనుల కోసం పొలంలో ఉన్న ఎద్దును విషసర్పం కాటేయడంతో అది కొద్దిసేపటికే కుప్పకూలి ప్రాణాలు విడిచింది. వెంటనే చికిత్స అందించేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని గ్రామస్తులు తెలిపారు.వ్యవసాయానికి ప్రధాన ఆధారంగా ఉన్న ఎద్దు మృతి చెందడంతో మోతిరామ్ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది.ఇప్పటికే వ్యవసాయ వ్యయాలు పెరిగిన నేపథ్యంలో ఇలాంటి ఘటన రైతుకు తీరని నష్టాన్ని మిగిల్చిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.ఆకాడి పండుగ రోజునే ఈ ఘటన జరగడం గ్రామంలో విషాదాన్ని నింపింది.పాముకాటు వల్ల నష్టపోయిన రైతుకు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు,రైతులు కోరుతున్నారు.వ్యవసాయ జీవనాధారమైన పశువులను కోల్పోతే రైతు కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడుతుందని,ఇలాంటి సందర్భాల్లో ప్రత్యేక పరిహార చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం...

బోధన్, జులై24 (విజన్ ఆంధ్ర) : ఎన్.ఎస్.యు.ఐ.ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలో శుక్రవారం చేపట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతం అయినట్లు ఎన్.ఎస్.యు.ఐ. బోధన్ నియోజకవర్గ అధ్యక్షులు అనిల్ పేర్కొన్నారు. ఢిల్లీ లో శాంతియుతంగా నిరసన చేపడుతున్న విద్యార్థులపై జరిగిన దాడులను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్ చేయాలని ఎన్.ఎస్.యు.ఐ. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు బోధన్, సాలూర మండలాలలోని విద్యాసంస్థలను బంద్ చేయడం జరిగిందన్నారు. నీట్ ప్రశ్న పత్రం లీకేజీ వ్యవహారంలో భాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.



# విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకునే నేరగాళ్లను శిక్షించాలి...

## బోధన్ లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం..

బోధన్, జులై 24(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్, సీపీఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు పుట్ట వరదయ్య లు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నుండి పార్లమెంటు వరకు కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులు, యువకులు శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రదర్శనగా వెళ్తితే వారిపై లాఠీలతో, భాష్ప వాయువుతో దాడి చేయడమే కాక అత్యంత అమానుషంగా అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తూ పెల్లెట్ల వర్షం కురిపించడం దుర్మార్గమైన చర్య అని ఖండించారు. దాడి చేయడమే కాక కేంద్రాన్ని ప్రశ్నిస్తున్న వారి పైన వారి ఆందోళనలో తీవ్రవాదులున్నారని దేశద్రోహులని చైనా వారు ఉన్నారంటూ మాట్లాడుతూ ఉద్యమాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. నీట్ ఎగ్జాం లీకుకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశ పౌరులకు రాజ్యాంగం కల్పించిన నిరసన తెలిపే హక్కును కాల రాస్తూ అవినీతితో కూరుకుపోతున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ ప్రజలు ఉద్యమం చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం- ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)పార్టీ నాయకులు ఎండి ఇర్షాద్, గంగారాం, సిపిఐ(ఎం) పార్టీ నాయకులు గోపి, ఎం.సిపిఐ (యు) మోసిన్, ఎంసిపిఐయు ఫార్వర్డ్ పార్టీ నాయకులు నాగరాజు, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రగతి మరింత ముందుకు సాగాలి: పెద్దోళ్ల ప్రభాకర్

చేవెళ్ల, జూలై 24 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేటీఆర్ అందించిన సేవలు చిరస్మరణీయమని, ప్రజాసేవలో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని చేవెళ్ల మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆకాంక్షించారు. శుక్రవారం కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని చేవెళ్ల పట్టణంలోని శంకర్‌పల్లి చౌరస్తాలో ఆయన ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దోళ్ల ప్రభాకర్ మాట్లాడుతూ... తెలంగాణ అభివృద్ధి, సమాచార సాంకేతిక రంగ విస్తరణ, పారిశ్రామిక పురోగతిలో కేటీఆర్ అందించిన నాయకత్వం రాష్ట్రానికి విశేష గుర్తింపు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం ఆయనకు లభించాలని, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్మతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# దామరకుంట గ్రామంలో రైతులకు ఎల్‌నినో ప్రభావంపై అవగాహన

## -మర్కుక్ మండల వ్యవసాయ అధికారి రాము

మార్కుక్ జూలై 24,(విజన్ ఆంధ్ర ) :మర్కుక్ మండల పరిధిలోని దామరకుంట గ్రామంలో రైతుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి రాము మాట్లాడుతూ ఈ వానాకాలంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా సాధారణం కంటే వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉ ందని రైతులకు తెలిపారు.ఈ పరిస్థితుల్లో అధిక నీటి అవసరమున్న వరి పంట సాగును తగ్గించి,తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలైన పత్తి, కంది, పెసర, మినుము, జొన్న, సజ్జ, మొక్కజొన్న వంటి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.అలాగే వాన నీటిని నిల్వ చేయడానికి ఫార్మ్ ఫాండ్ ( పంట కుంటలు) నిర్మించడం వల్ల ఆరుతడి పంటలకు నీటి వినియోగానికి ఉ పయోగపడతాయని,అలాగే చేపలు పెంపకానికి కూడా ఉ పయోగపడతాయని,అలాగే ఆయిల్ పామ్ పంట సాగు నిదానం దాని వల్ల కలుగు లాభాలను గ్రామ రైతులకు వివరించారు.అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ, నేల తేమను కాపాడే యాజమాన్య పద్ధతులను పాటించాలని, వ్యవసాయ శాఖ సూచించిన పంటలనే సాగు చేసి నష్టాలను తగ్గించుకోవాలని రైతులకు వివరించారు.రైతులు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని, అవసరమైన సాంకేతిక సలహాల కోసం తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్, ఉప సర్పంచ్,టెక్నికల్ అసిస్టెంట్ కమలాకర్ రెడ్డి,మండల మెడికల్ ఆఫీసర్,ఏఎన్ఎం, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు గ్రామ రైతులు పాల్గొన్నారు.




# కవ్వాల్ గ్రామ దళిత కాలనీలు అభివృద్ధికి ఆమడ దూరం

## - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య

జన్నారం, జులై 24 (విజన్ ఆంధ్ర) : కవ్వాల్ గ్రా మంలోని దళిత కాలనీలు అభివృద్ధికి ఆమడ దూ రంలో వున్నాయని రాష్ట్ర ప్రభుత్వం దళితుల పట్ల

వివక్షత విడనాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యు లు పైళ్ల ఆశయ్య అన్నారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం రోజున జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామాన్ని ఆయన సందర్శించి దళితవాడ సమస్య లపై సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్హత కలిగిన అనే కమంది దరఖాస్తు చేసినప్పటికి మొదటి విడతలో ఇల్లు మంజూరు కాలేదని తెలిపారని అన్నారు. ఉ న్న ఇండ్లను కూలగొట్టుకొని ఇందిరమ్మ ఇల్లు కోసం కవర్లు కప్పుకొని జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చే శారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో దళితులకు ప్రాధాన్యత లేకపోవడంతో అనేకమంది నిరుపేద దళితులు పెంకుటిండ్లలో,రేకుల షెడ్లలో కవర్లు క ప్పుకొని జీవిస్తున్నారని ప్రత్యక్షంగా సర్వేలో చూసా మని ఆయన తెలిపారు. నిరుపేదలైన దళితులకు వెంటనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి రాజకీ య జోక్యం లేకుండా ప్రభుత్వం చూడాలని డిమాం డ్ చేశారు. అదేవిధంగా దళితవాడలో సిసి రోడ్లు, విద్యుత్ స్తంభాలు వెంటనే ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కరికారపు అశోక్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొండగొర్ల లింగన్న, సిఐటియు నాయకులు లక్ష్మణ్, దాసన్న రాజన్న, అంబటి కాంతయ్య, కురుమ శంకరయ్య, గోపాల ఆశయ, గోపాల రమేష్, మామిడి వెంకటరాజ్యం, అల్లాటి రాజన్న, కాలువ చంద్రయ్య సత్తవ్వ, భూ మవ్వ, హసీనా తదితరులు పాల్గొన్నారు.



## గాదిగూడలో విద్యాసంస్థలు బంద్ ప్రశాంతం



గాదిగూడ, జులై 24(విజన్ ఆంధ్ర ):నిట్ పేపర్ లైకజ్ కి వ్యతిరేకంగా గాదిగూడ మండల వ్యాప్తంగా విద్యార్థి సంఘాలు చేపట్టిన విద్యాసంస్థలు బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్బంగా ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పెందోర్ సంతోష్ మాట్లాడుతూ కేంద్రమంత్రి ధర్మేందర్ ప్రదాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడాన్నికి త్రివంగా ఖండించారు. అయన వెంట ఆయా విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేశంపేట మండల కేంద్రంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

### - పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు మురళి యాదవ్

విజన్ ఆంధ్ర కేశంపేట 25 కేశంపేట మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ జన్మదిన వేడుకలు కేశంపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న షాద్నగర్ మాజీ శాసనసభ్యులు వై అంజయ్య యాదవ్ కుమారుడు వై మురళి యాదవ్ హాజరై కేక్ కటింగ్ చేసి కార్యకర్తలను తినిపించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట మాజీ సర్పంచ్ నవీన్ కుమార్. బి ఆర్ఎస్ నాయకులు జమాల్ ఖాన్ కొత్తపేట డిప్యూటీ సర్పంచ్ దర్శన్. మరియు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## ఇంధనపల్లి సౌత్ బిట్ లో 4 టేకు చెట్లు నరికివేత

### - చెట్లు నరికిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు

### - ఇంధనపల్లి అటవీ క్షేత్రాధికారి లక్ష్మీనారాయణ

జన్నారం, జులై 24 (విజన్ ఆంధ్ర) : జన్నారం అట వీ డివిజన్ కు చెందిన ఇంధనపల్లి రేంజ్ లోని సౌత్ బిట్ లో 4 టేకు చెట్లు నరికివేతకు గురైనట్లు శుక్రవారం రోజున ఇంధనపల్లి అటవీ క్షేత్రాధికారి జి.లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4 టేకు చెట్ల నరికివేతలో రెండు చెట్లు గాలికి పడగా మరోఒకటి కాలిపోయిం దని తెలిపారు. వీటి విలువ సుమారు 60 వేల వర కు వుంటుందని చెట్లను నరికిన వారి గురించి వి చారిస్తున్నామని నరికిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని తెలిపారు. ఈ నరికివేతలో సిబ్బందికి సం బంధం ఉన్నట్లు తేలితే శాఖ పరమైన చర్యలు ఉం టాయని తెలిపారు. కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో అక్రమ ఇసుకను, అక్రమ కలపను నివారిస్తున్న సం దర్బంలో కొందరు వ్యక్తులు కావాలని చిన్న చిన్న వాటిని పెద్దగా చేసి చూపుతున్నారని కాబట్టి అట వీశాఖకు ప్రజలు సహకరించగలరని కోరారు.

## ఎమ్మెల్యే మల్లారెడ్డి కి ఆశాడి ఉత్సవాల ఆహ్వానం



### - బావనంద పూర్ సర్పంచ్ నరిగే సత్తమ్మ రమేష్

మర్కుక్ జూలై 24, ( విజన్ ఆంధ్ర ) : తెలంగాణ పండరీపురంగా పేరు గాంచిన పాండు రంగ ఆశ్రమంలో చారిత్రక ఆశాడి ఉత్సవాలు ఈ నెల 25,26 జరుగుతున్న సందర్భంగా

భక్తోత్సవముగా జరిగే ఆషాడి ఉత్సవాలకు విచ్చేయాలని శుక్రవారం నాడు ఎమ్మెల్యే చామకుర మల్లారెడ్డి ని భావానందపూర్ గ్రామ సర్పంచ్ నరిగే సత్తెమ్మ రమేష్ మర్యాదపూర్వకంగా కలసి పాండురంగాశ్రమ ఉత్సవ ఆహ్వాన పత్రిక ను అందజేశారు.

# ఎన్ ఎస్ యు ఐ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ ..!

### - కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా కి డిమాండ్..!



. నీట్ పేపర్ లీక్ ఘటనపై ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జికి నిరసనగా మరియు పేపర్ లీకు పై సంబంధించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర NSUI పిలుపు మేరకు భీమదేవరపల్లి మండలంలోని అన్ని విద్యాసంస్థల బందు విజయవంతం అయింది.

NSUI మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండలంకు సంబంధించిన అన్ని గ్రామాలలో పాఠశాలలు మరియు కళాశాలలు విజయవంతంగా బంధు చేయడం జరిగింది.

. ఈ సందర్భంగా NSUI మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన అమానుషమైన లాఠీచార్జినీ, అలాగే దేశ విద్యా వ్యవస్థ పట్ల కేంద్ర ప్రభుత్వం వహిస్తున్న తీవ్ర నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ... (చీజుజు) పేపర్ లీక్ ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ... లోకసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ గారు విద్యార్థుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా చేస్తున్న పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్క విద్యార్థి పక్షాన నిలబడతామని తెలుపుతూ, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వారు రాజీనామా చేసేంతవరకు మరియు మా డిమాండ్ల పరిష్కారం అయ్యేంతవరకు నిరసనలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్, NSUI నాయకులు ఆదరి మహేందర్ యాదవ్, మరియు యువజన కాంగ్రెస్ నాయకులు చిట్కూరి అనిల్, గుడిగందుల రాజు, ఆదరి రాజేందర్ యాదవ్, గిరబోయిన అఖిల్ యాదవ్, చిట్కూరి నితిన్, తాళ్ల అరవింద్ గౌడ్, మర్రి దేవరాజు,వేణు,నిఖిల్, తాళ్లపల్లి ప్రవీణ్, తాళ్ల అరవింద్, చిట్టంపల్లి స్వామి, లడ్డ, కూకట్ల కౌశిక్ యాదవ్, మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది

# ఎల్-నినోతో అప్రమత్తం కావాలి

### - ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు సూచన



బెల్లంపల్లి జులై 24 విజన్ ఆంధ్ర : ఎల్-నినో ప్రభావంతో ఈ వానాకాలంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టాలని వ్యవసాయ అధికారులు సూచించారు. కాసిపేట మండలం మాల్కేపల్లి గ్రామంలో శుక్రవారం సహజ వ్యవసాయం, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా సహజ వ్యవసాయం వల్ల సాగు వ్యయాలు తగ్గడంతో పాటు నేల సారవంతత పెరిగి పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని వివరించారు. జీవామృతం, ఘన జీవామృతం, బీజామృతం తయారీ, మల్చింగ్, అంతర పంటలు, పంట మార్పిడి విధానాలు, స్థానిక వనరులతో వ్యవసాయం చేసే పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.

వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని వరి సాగును పరిమితం చేసి, కంది, జొన్న, పెసర, మినుము, ఉలవలు వంటి తక్కువ నీటి అవసరం ఉన్న ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. చెరువులు, బోరుబావుల కింద కూడా నీటి లభ్యతను బట్టి పంటల ఎంపిక చేసుకోవాలని తెలిపారు.

రసాయనిక ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి, ముఖ్యంగా యూరియాను పంట అవసరానికి అనుగుణంగా మాత్రమే వినియోగించాలని సూచించారు. యూరియా బుకింగ్ యాప్ వినియోగంపై కూడా రైతులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు వి. రాజా నరేందర్, మండల వ్యవసాయ అధికారి చల్లా ప్రభాకర్, వ్యవసాయ విస్తరణ అధికారి కె. నాగ దీప్తి పాల్గొన్నారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరై సహజ వ్యవసాయం, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన పొందారు.

# ఎన్ ఎస్ యు ఐ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ ..!

### - కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా కి డిమాండ్..!

భీమదేవరపల్లి జూలై 24 (విజన్ ఆంధ్ర) : నీట్ (చీజుజు) పేపర్ లీక్ ఘటనపై ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జికి నిరసనగా మరియు పేపర్ లీకు పై సంబంధించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర చీూఖ× పిలుపు మేరకు భీమదేవరపల్లి మండలంలోని అన్ని విద్యాసంస్థల బందు విజయవంతం అయింది.

NSUI మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండలంకు సంబంధించిన అన్ని గ్రామాలలో పాఠశాలలు మరియు కళాశాలలు విజయవంతంగా బంధు చేయడం జరిగింది.

. ఈ సందర్భంగా చీూఖ× మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన అమానుషమైన లాఠీచార్జినీ, అలాగే దేశ విద్యా వ్యవస్థ పట్ల కేంద్ర ప్రభుత్వం వహిస్తున్న తీవ్ర నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ... (చీజుజు) పేపర్ లీక్ ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ... లోకసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ గారు విద్యార్థుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా చేస్తున్న పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్క విద్యార్థి పక్షాన నిలబడతామని తెలుపుతూ, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వారు రాజీనామా చేసేంతవరకు మరియు మా డిమాండ్ల పరిష్కారం అయ్యేంతవరకు నిరసనలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్, చీూఖ× నాయకులు ఆదరి మహేందర్ యాదవ్, మరియు యువజన కాంగ్రెస్ నాయకులు చిట్కూరి అనిల్, గుడిగందుల రాజు, ఆదరి రాజేందర్ యాదవ్, గిరబోయిన అఖిల్ యాదవ్, చిట్కూరి నితిన్, తాళ్ల అరవింద్ గౌడ్, మర్రి దేవరాజు,వేణు,నిఖిల్, తాళ్లపల్లి ప్రవీణ్, తాళ్ల అరవింద్, చిట్టంపల్లి స్వామి, లడ్డ, కూకట్ల కౌశిక్ యాదవ్, మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది

# ఏఐవైఎఫ్,బీఎస్పీల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జులై 24 : నీట్ పేపర్ లీకేజికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలో అఖిల భారత యువజన,సమాఖ్య బీఎస్పీ సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ కుంభకోణం వలన 21 మంది అమాయక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని,ఈ ఆత్మహత్యలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు.కేంద్ర ప్రభుత్వం వైఫల్యం వల్లనే వరుసగా జాతీయస్థాయి ప్రమాణాలు కలిగిన పరీక్షల పేపర్లు లీకేజీలు అవుతున్నాయని, విద్యార్థులు నష్టపోతున్న ఇప్పటివరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు.కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ పేపర్ లీకేజీలకు బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని గత కొన్ని రోజులుగా శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న విద్యార్థి యువత పట్ల కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరించడం దుర్మార్గమని అన్నారు. శాంతియుతంగా జంతర్ మంతర్ నుండి పార్లమెంట్ మార్చ్ నిర్వహిస్తున్న విద్యార్థి యువతపై విచక్షణరహితంగా కేంద్ర ప్రభుత్వం



పోలీసులచే లాఠీ చార్జీలు,భాష్ప వాయుగోళాలు, వాటర్ కెనాన్లు ప్రయోగించి ఇష్టానురీతంగా దాడులు చేసి తీవ్రంగా గాయపరచడం జరిగిందని,విద్యార్థి యువతపైదాడికి పాల్పడిన పోలీసులపై విచారణ చేసి సస్పెండ్ చేయాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్రాజీనామా చేయాలని జనగాం రాజ్ కుమార్ వేల్పుల రాజు లు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు విష్ణువర్ధన్, రాజేష్, సాయికిరణ్,వరుణ్ సందేశ్ గణేష్, రవితేజ, అంజి, మహేష్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



## గౌతమ బుద్ధ,సేవ రత్న అవార్డు గ్రహీతలకు సన్మానం

దౌల్తాబాద్,జూలై 24(విజన్ ఆంధ్ర): జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకుని సిద్దిపేట జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చిన ముత్యాల నర్సింలు రజక ధమ్మచారి, మహమ్మద్ సుల్తాన్ ఉమర్‌లకు ఈ నెల 26న ఉదయం 11 గంటలకు దౌల్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి ఉప్పర మల్లేశం తెలిపారు.జాతీయ గౌతమ బుద్ధ అవార్డు గ్రహీత ముత్యాల నర్సింలు రజక ధమ్మచారి, జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత మహమ్మద్ సుల్తాన్ ఉమర్‌లను సన్మానించనున్నట్లు తెలిపారు. బీఎస్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ, బుద్ధ విహార్ మైత్రి సంఘం, ధమ్మపద ఫిలోమత్ సొసైటీ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని బౌద్ధ అభిమానులు, అంబేద్కర్ వాదులు, ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా బీఎస్ఐ జిల్లా అధ్యక్షులు శంకర్ బోధి, కోశాధికారి సాయిబాబు, జిల్లా కమిటీ సభ్యులు తిరుపతిరావు, నాగరాజు, బాలపోచయ్య,మెండె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూరులో సీసీ కెమెరాల కొరత.. పెరుగుతున్న చోరీలు, ప్రమాదాలు

ప్రేమదేవరపల్లి జూలై 24 (విజన్ ఆంధ్ర) భీమదేవరపల్లి మండలం, ముల్కనూర్: గ్రామంలో సీసీ కెమెరాలు లేకపోవడంతో భద్రత ప్రశ్నార్థకంగా మారింది. గత మూడు నెలలుగా రోడ్డు ప్రమాదాలు తరచుగా జరుగుతుండగా, వ్యవసాయ బావుల వద్ద మోటార్లు, పశువుల చోరీలు పెరుగుతున్నాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అదే విధంగా పెట్రోల్ బంక్ వెనుక పార్కింగ్‌లో నిలిపిన ద్విచక్ర వాహనాల అరన్లు (విడిభాగాలు) కూడా దొంగతనానికి గురవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. సీసీ కెమెరాలు లేకపోవడంతో నిందితులను గుర్తించడం, సంఘటనలపై ఆధారాలు సేకరించడం కష్టంగా మారుతోందని పేర్కొంటున్నారు.

గ్రామంలోని ప్రధాన కూడళ్లు, పెట్రోల్ బంక్ పరిసరాలు, వ్యవసాయ ప్రాంతాలు, రద్దీ కూడళ్లలో వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి గ్రామంలో భద్రతను బలోపేతం చేయాలని గ్రామస్థులు జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖను కోరుతున్నారు.

## సుల్తాన్‌పూర్ జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో కే. శంకర్

చౌటకూర్, జూలై 24 (విజన్ ఆంధ్ర): చౌటకూర్ మండలంలోని సుల్తాన్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపీడీవో కే. శంకర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మూత్రశాలలు, తరగతి గదులు, పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాల ఆవరణను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాఠశాలలో పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పావని, గ్రామ సర్పంచ్ గీతా రమేష్, ఉప సర్పంచ్ మహేష్ , శ్రీనివాస్ రెడ్డి, ఏపీఓ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# చౌటకూర్‌కు రూ.35.50 కోట్ల ట్రైబల్ లా కాలేజీ మంజూరు..

## మంత్రి దామోదర రాజనర్సింహకు గిరిజన నాయకుల కృతజ్ఞతలు

చౌటకూర్, జూలై 24 (విజన్ ఆంధ్ర) : కేంద్రంలో రూ.35.50 కోట్ల వ్యయంతో ట్రైబల్ లా కాలేజీని మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహకు బొమ్మరెడ్డిగూడెం తాండ గిరిజన నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గిరిజన నాయకుడు ఆర్. గోపాల్ మాట్లాడుతూ, గిరిజన యువత న్యాయ విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదగాలనే లక్ష్యంతో ట్రైబల్ లా కాలేజీని మంజూరు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన మంత్రి దామోదర రాజనర్సింహకు గిరిజన సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. అలాగే అందోల్ నియోజకవర్గంలో విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. గిరిజనుల సంక్షేమం,



అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సరపల్లి రామచందర్ రెడ్డి, సాయిలు, బొమ్మరెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరిసింగ్, ఆర్. గోపాల్, రాములు, మేఘరాజ్ నాయక్, మహేష్ రాథోడ్, గణేష్ జాదవ్, కిషన్ (డీలర్), దుర్వాష్, జైల్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పై ఆరోపణలు చేస్తే సహించేది లేదు

- కుల్కచర్లలో భాజపా నాయకుల ముందస్తు అరెస్టులు.
- రాహుల్ గాంధీ అసత్య ప్రచారాలను ఖండించిన ప్రహ్లాద్ రావు.

24ఖజా02: కుల్కచర్ల పోలీస్‌స్టేషన్ ఎదుట మాట్లాడుతున్న ప్రహ్లాద్ రావు




కుల్కచర్ల, జూలై, 24(విజన్ ఆంధ్ర): కేంద్ర ప్రభుత్వం పై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపణలు చేస్తే సహించేది లేదని బీజేపీ వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్‌రావు మండిపడ్డారు. కుల్కచర్లలో బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి పోలీస్టేషన్ కు తరలించాలి. ఈ సందర్భంగా ప్రహ్లాద్ రావు మాట్లాడుతూ.... విద్యార్థులను అడ్డు పెట్టుకొని రాజకీయంగా పబ్బం గడపాలనుకోవడం సమంజసం కాదన్నారు. రాజకీయ ప్రేరేపితమైనటు వంటి దేశ వ్యతిరేక శక్తులు ఈ కుట్రలు పన్నుతున్నారని చెప్పారు. అప్పటి యూపీఏ ప్రభుత్వ హయాంలో పేపర్ లీకేజీలు జరిగినప్పుడు ఈ నిరసనలు ఏమైనాయని వివరించారు. గతేడాది నల్గొండలో పేపర్ లీకేజీ అయితే ముఖ్యమంత్రి మరియు విద్యా శాఖ మంత్రిగా ఉన్న ఈ రేవంత్ రెడ్డి రాజీనామా చేశారా అని ప్రశ్నించారు. మోసపూరిత నాయకుల కుట్రలను ప్రజలు విశ్వసించలేరని తెలియజేశారు. కార్యక్రమంలో దిశా కమిటీ సభ్యులు జానకీరాం, కుల్కచర్ల సర్పంచి అంజిలయ్య, ఉప సర్పంచి విజయ్ కుమార్, జిల్లా నాయకులు మహిపాల్, బందెయ్య, శ్రీనివాస్, కర్ణయ్య, రాజ్ కుమార్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# చౌటకూర్‌లో కోతుల బెడద.. చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్

చౌటకూర్, జూలై 24 (విజన్ ఆంధ్ర ):- సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల కేంద్రంలో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. కోతుల కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడం, చిన్నారులు, వృద్ధులను భయభ్రాంతులకు గురిచేయడం వంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతుల సంచారంతో ప్రజలు బయటకు రావాలన్నా భయపడే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా మహిళలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు తెలిపారు. ఈ సమస్యను అధికారులు వెంటనే గుర్తించి, అటవీ శాఖ సహకారంతో కోతులను పట్టించి సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని వారు కోరుతున్నారు.



## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు

జన్నారం, జులై 24 (విజన్ ఆంధ్ర) : బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి భూక్య జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజు న జన్నారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లీ విగ్రహం వద్ద బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్ ఆధ్వర్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జ న్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించు కుంటు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం సులువ జనార్ధన్ మాట్లాడుతూ తెలంగాణ అభి వృద్ధికి కేటీఆర్ ఐటీ,మున్సిపల్ శాఖ మంత్రిగా అం దించిన సేవలు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చాయని కొనియాడారు. యువతకు ఎల్లప్పుడూ వెన్నుద న్నుగా నిలిచే కేటీఆర్ నాయకత్వం పార్టీ శ్రేణులకు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భ విష్యత్తులో ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో నాయ కులు బాలసాని శ్రీనివాస్, సత్యం, ఫజల్ ఖాన్, ము నవర్ అలీ, భరత్ కుమార్, జాడి గంగధర్, సాయి ని ప్రసాద్, ప్రభుదాస్, నర్సాగౌడ్, రాములు, దాసరి శ్రీను, జాజాల శ్రీకాంత్, మహేష్, శ్రీను, సాగర్,అయి లవేని రవి, కొండూకూరి ప్రభుదాస్, ప్రశాంత్, పురు షోత్తం, భూతం శ్రీను, బబ్లు, మహేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## పాపన్నపేటలో ప్రమాద బాధితులను పరామర్శించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

పాపన్నపేట,జూలై24 (విజన్ ఆంధ్ర) : మండల కేంద్రమైన పాపన్నపేటకు చెందిన మరెల్లి రాములు,చిన్న కటికే రషీద్ గత వారం రోజుల క్రితం హైద్రాబాద్ శివారులో మేకలను అమ్మడానికి వెళ్లి నిద్ర రావటంతో రోడ్డు పక్కన తమ వాహనాన్ని నిలపగా, ప్రమాద వశాత్తు కంటైన్నర్ ఢీకొన్న ఘటనలో అక్కడికక్కడే మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు శుక్రవారం పాపన్నపేటలోని ఆయన స్వగృహాలకు వచ్చి ఇరువురు కుటుంబీకులను పరామర్శించారు. మరెల్లి రాములు,చిన్న కటికే రషీద్ కుటుంబాలకు,గాయపడి ఇంట్లో మంచంపై చికిత్స పొందుతున్న చిన్న కటికే గౌస్‌లకు తమ వంతుగా పూర్తి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగంపేట నరేందర్ గౌడ్,పాపన్నపేట చేనేత సహకార సంఘం అధ్యక్షుడు కొడపాక విట్టల్,పాపన్నపేట మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు వళ్ళందేశి శ్రీనివాస్,ఉప సర్పంచ్ ఎండీ.సద్దాం,మాజీ జడ్పీటీసీ సభ్యులు ఎల్.మల్లప్ప,నాగ్సన్ పల్లి సర్పంచ్ దండెం దుర్గేశ్,కుర్తివాడ సర్పంచ్ చెట్టుకిందిశ్రీధర్,మాజీ ఉప సర్పంచ్ ఎండీ.ఖలీం, నాయకులు దోసనీ సంగమేశ్వర్,ముషెట్టి కిష్టయ్య,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ.గౌస్,సుంకరి ఆంజనేయులు, బెస్త శ్రీశైలం, కుర్తివాడ ప్రసాద్ గౌడ్,క్యాశగల్ల ప్రవీణ్ గౌడ్, వార్డు సభ్యులు సీతా నగరం రాజు,కుమ్మరి పోచయ్య, యేసు,చిన్న కటికే ఇబ్రహీం,ఎండీ. రఫీ,ఎండీ. రషీద్,బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# శాంతియుత నిరసన ర్యాలీలో మండల కాంగ్రెస్ పార్టీ

**- రాహుల్ గాంధీ అక్రమ అరెస్టు,విద్యార్థులపై లాఠీచార్జికి నిరసనగా మండల కేంద్రంలో శాంతియుత ర్యాలీ**

మంగపేట, విజన్ ఆంధ్ర(జూలై24) : మంగపేట మండల కేంద్రంలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ అక్రమ అరెస్టు,విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిని నిరసిస్తూ నిర్వహించిన శాంతియుత నిరసన ర్యాలీలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలుభారీగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు ,
జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య,
జిల్లా ఆర్ టీ ఐ హ్యూమన్ రైట్స్ చైర్మన్ బంద జగన్మోహన్ రెడ్డి మంగపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాడిశ ఆదినారాయణ మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న రాహుల్ గాంధీ గారు ముఖ్యంగా పేద,మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన నీట్ పరీక్ష పేపర్ లీకేజీ అంశంపై కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నారని తెలిపారు.విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ అమాయక విద్యార్థుల జీవితాలతో కేంద్ర



ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని విమర్శించారు.నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ని అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యంపై దాడి అని,విద్యార్థులపై లాఠీచార్జి చేయడం, విద్యార్థులనే దోషులుగా చిత్రీకరించడం అత్యంత అమానుషం,ఖండనీయమని పేర్కొన్నారు.రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును ఖండిస్తూ నిర్వహించిన ఈ శాంతియుత నిరసన ర్యాలీలో జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# కొండా వెంకట రంగారెడ్డి సేవలు చిరస్మరణీయం

**- చేవెళ్లలో ఘనంగా వర్ధంతి నిర్వహించి విగ్రహానికి నివాళు లర్పించిన బీజేపీ నాయకులు**

చేవెళ్ల, జూలై 24 (విజన్ ఆంధ్ర): తెలంగాణ గర్వించదగ్గ మహనీయుడు కొండా వెంకట రంగారెడ్డి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. శుక్రవారం కొండా వెంకటరంగారెడ్డి వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బిజెపి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీశైలం డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కొండా వెంకటరంగారెడ్డి కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, ప్రజాహిత నాయకుడిగా తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. నిజాం పాలనలోని అన్యాయాలకు ధైర్యంగా ఎదురు నిలిచి ప్రజల్లో చైతన్యం నింపారని, స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించడంతో పాటు విద్యాభివృద్ధి, సామాజిక న్యాయం, రైతుల సంక్షేమం కోసం విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి ఉప ముఖ్యమంత్రిగా ప్రజాహిత పరిపాలన అందించిన ఆయన సేవలకు గుర్తింపుగానే నేటి రంగారెడ్డి జిల్లాకు ఆయన పేరు పెట్టారని తెలిపారు. ప్రస్తుత తరం కొండా వెంకట రంగారెడ్డి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, అధికారం కోసం కాకుండా ప్రజాసేవ



కోసం రాజకీయాలు చేయాలనే సందేశాన్ని ఆయన జీవితం అందిస్తోందని, నిజాయితీ, నిబద్ధత, సేవాభావంతో పనిచేస్తేనే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలవవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి ఎర్రవల్లి అశోక్, చేవెళ్ల మున్సిపల్ జనరల్ సెక్రెటరీ చేగురి ప్రవీణ్ రెడ్డి, మున్సిపల్ ఉపాధ్యక్షులు పీసరి శ్రీకాంత్ రెడ్డి, తెలుగు శ్రీనివాస్, నాయకులు పాగ వెంకటేష్, బండారు చంద్రశేఖర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, వడ్డే గణేష్, జయసింహారెడ్డి, వడ్ల అక్షయ్, రాఘవేంద్ర చారి, పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

వాజేడు,జూలై24(విజన్ ఆంధ్ర):బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు శుక్రవారం వాజేడు మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ధర్మవరం గ్రామంలో మానసిక వికలాంగులకు నిత్యవసర సరుకులు, పండ్లు పంపిణీ చేశారు. కేటీఆర్ కలకాలం ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నూగూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య, మండల అధ్యక్షులు పెనుమల్ల రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు బెనిని, కొత్తగట్టు సాంబం, గార తిరుపతి, శేషు, ముడిగ తిరుపతి, గొంది రమణ రావు, సాంబశివరావు, శ్రీనివాస్, తాతారావు తదితరులు పాల్గొన్నారు




## కేటీఆర్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు.. పండ్ల పంపిణీ

బెల్లంపల్లి, జూలై 24 విజన్ ఆంధ్ర : భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని బెల్లంపల్లి నియోజకవర్గంలో శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేటీఆర్ ఆయురారోగ్యాలతో పాటు ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ప్రార్థించారు. అనంతరం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన దుర్గం చిన్నయ్య, అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సమాజ సేవే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని, ప్రజలకు అండగా ఉండే కార్యక్రమాలను పార్టీ నిరంతరం కొనసాగిస్తుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, బీఆర్ఎస్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.